THE ANDHRA PATRIKA, MADRAS

ఉత్తమ శైవమత గ్రంథము
పండితారాధ్యచరిత్ర
వెల రు 5-0-0లు, ప్యాకింగ్ పోస్టేజి రూ. 1-5-0.
ఆంధ్ర గ్రంథమాల
పోస్టు బాక్సు 212, మదరాసు 1

ఆంధ్రపత్రిక

శ్రీమద్భగవద్గీత
గ్రంథకర్త:
శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావుగారు
అరవ ముద్రణము
వెల రు 4-0-0 పోస్టేజి రు 0-10-0
ఆంధ్రగ్రంథమాల, మద్రాసు 1

Regd. No M. 1118 సంపుటం 38. సంచిక 126 FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO. సోమవారం 6-8-1951 వెల 1 అణా.

'కాశ్మీర్ సమీరుముట్టితేప్రతిఘటించేమాట ముమ్మాటికినిజం'

ఎన్నికల అనంతరం సి. తరగతి రాష్ట్రాలకు పార్లమెంటరీప్రభుత్వం

ప్రస్తుత బిల్లును సవరించడానికి సంస్థానశాఖ నిర్ణయం

న్యూఢిల్లీ, ఆగస్టు 4. 'సి' తరగతికి చెందిన అన్ని రాష్ట్రాల్లోనూ, ప్రజాస్వామిక ప్రభుత్వవిధానాన్ని అమలు జరపడానికి కేంద్రప్రభుత్వం నిశ్చయించింది. జపనరిహద్దులో ఉన్న మణిపూర్, త్రిపుర, కచ్ రాష్ట్రాలకు మాత్రం ఇది వర్తించదు.

ఇందుకు అనుగుణంగా పార్లమెంటు శీతాకాల సమావేశంలో ప్రతిపాదించబడిన బిల్లును ఉపసంహరించి కొని ప్రభుత్వం సరికొత్త బిల్లును తయారుచేసింది. ఈరోజు సంస్థానాల శాఖామంత్రి శ్రీ యు. N. గోపాలస్వామి అయ్యంగారి అధ్యక్షతను 'సి' తరగతి రాష్ట్రాలకు చెందిన పార్లమెంటు సభ్యులు సమావేశమైనారు ఈ సమావేశ ఫలితంగానే ప్రభుత్వం ఈ నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తుంది.

ఈ కొత్త బిల్లుప్రకారం ఈరాష్ట్రాలకు శాసనసభలు, మంత్రి వర్గాలు ఏర్పడతవి. ఎ, బి, రాష్ట్రాలకు గవర్నర్లు, రాజప్రముఖులు ఉన్నట్లు 'సి' తరగతి రాష్ట్రాలకు చీఫ్ కమీషనర్లుంటారు. అయితే గవర్నర్లకూ, రాజప్రముఖులకూ ఉంటున్న అధికారాలకంటే వీరికి అదనంగా కొన్ని రిజర్వు అధికారాలు ఉంటవి. ఢిల్లీకి సంబంధించి చీఫ్ కమీషనర్‌కు ఇంకా హెచ్చు అధికారం ఉంటుంది మంత్రుల సమావేశాలు ఈ కమీషనర్ల అధ్యక్షతనే జరుగుతూ ఉంటవి

ఈ నిర్ణయాలను పొందుపరస్తూ ఈ రోజు విడుదలైన అధికార ప్రకటన ఈ విధంగా ఉంది.

హిమాచల ప్రదేశ్, వింధ్య ప్రదేశ్ అజ్మీర్, ఢిల్లీ, భూపాల్, కూర్గు రాష్ట్రాల్లో రాబోయే ఎన్నికల అనంతరం శాసనసభలు, మంత్రివర్గాలూ ఏర్పడతవి. ఈ మంత్రివర్గాలు శాసనసభకు బాధ్యత కలిగి ఉంటవి. వీరైన 'సి' తరగతి రాష్ట్రాలన్నింట్లో అవకాశం ఉన్నంతవరకు ఆచరణ పాధ్యమైన స్వపరిపాలనను, బాధ్యతాయుత ప్రభుత్వ విధానాన్ని అమలు జరపడానికి తీర్మానించుకొని తదనుగుణంగా ప్రస్తుతం 'పార్లమెంట్ విచారణలో ఉన్న బిల్లును సవరించడానికి ప్రభుత్వం నిశ్చయించింది. ఈ సవరణల ప్రకారం, ఎన్నికలు పూర్తికాగానే ఎ. బి. రాష్ట్రాల్లో మాదిరిగానే 'సి' తరగతికి చెందిన పైన పేర్కొన్న అరు రాష్ట్రాల్లోనూ శాసన సభలు, మంత్రివర్గాలూ ఏర్పడతవి

క్రమేపీ ఈ బిల్లును, ఒక్క బిలాస్పూరు మినహాగా, మిగతా 'సి' రాష్ట్రాలకు కూడా వర్తింప చేయడానికి వీలుగా ఒక క్లాజును చేర్చారు బిలాస్పూరు విషయంలో భాక్రా ప్రాజెక్టు నిర్మాణంవల్ల ఏర్పడే ఆర్థిక చిక్కులే ప్రతిబంధకాలవుతవి

ఈ రాష్ట్రాలనుండి పార్లమెంటుకు ఎన్నికైన ప్రతినిధులతో ఈ విషయాన్ని సమగ్రంగా చర్చించిన మీదటే ప్రభుత్వం ప్రస్తుత బిల్లును సవరించడానికి తీర్మానించుకుంది

ఈ రాష్ట్రాల శాసనసభలకు, ఎ బి రాష్ట్రాల శాసనసభలకు ఉంటున్న అధికారాలు అన్నీ వుంటవి అయితే ఈ రాష్ట్రాలపై ఆయా శాసనసభల కంటున్న అధికారం పార్లమెంటుకూ ఉంటుంది

కమీషనర్ల అధికారం కూడా వీలైనంతవరకు పరిమితం చేయబడింది మంత్రిమండలి నిర్ణయించిన విషయాన్ని తిరిగి విచారించవలసిందని కమీషనరు మంత్రిమండలిని కోరవచ్చు ఈ రాష్ట్రాలకు సంబంధించిన ఏ విషయాన్నయినా కమీషనర్ కేంద్ర ప్రభుత్వానికి తెలుపుకూడా ఉండవచ్చు. ఈ కమీషనర్లకు ప్రత్యేక వీటో అధికారాలు ఏమీలేవు కాకపోతే ద్రవ్యబిల్లులు, న్యాయస్థానాలు, పబ్లిక్ సర్వీసెస్ కమీషనర్లకు సంబంధించిన బిలులను మాత్రం శాసన సభలో ప్రతిపాదించడానికి ముందు కమీషనర్ల అనుమతాన్ని పొందవలసి ఉంటుంది

విజయవాడ, ఆగస్టు 4. కడపజిల్లా కాంగ్రెసు ఎన్నికోద్యోగి పదవినుండి శ్రీ పి. జాగిరెడ్డిగారు నేడు కొన్ని 'అనివార్య' కారణాలవల్ల మానుకొన్నారు. వారిస్థానే సందా నారాయణప్పగారిని నియమించటమయిందని, ప్రదేశ కాంగ్రెసు కార్యదర్శి అల్లూరి సత్యనారాయణగారు తెల్పుతున్నారు. (స్వ వి)

లియాకతాలీకినెహ్రూజవాబు

శాంతిప్రతిపాదనలకు ముష్టిప్రదర్శనం మార్గం కాదని ప్రధాని హెచ్చరిక

న్యూఢిల్లీ, ఆగస్టు 5 "కాశ్మీర్‌మీద దాడిచెయ్యడం అంటే, భారత భూభాగంమీద దురాక్రమణ జరిపినట్లే, ఇట్టి దురాక్రమణను మా సర్వశక్తులా మేము ప్రతిఘటించి తీరుతాము." అని భారతప్రధాని నెహ్రూ పాకిస్తాన్ ప్రధాన మంత్రి లియాకతాలీఖాన్‌కు నిన్నపంపిన ప్రత్యుత్తరంలో హెచ్చరిక చేశారు.

"పిడికిలి బిగించి ముష్టిప్రదర్శనాలు సాగించడం వల్ల, యుద్ధప్రలాపాలవల్లా శాంతి సిద్ధించేదికాదు శాంతిప్రతిపాదనలు చేయదలిస్తే అది మార్గమేకాదు." అని కూడా నెహ్రూ ఉద్ఘాటించారు

"యుద్ధంచేసి అయినాసరే, కాశ్మీరును గురించిన మా ఆశలను, మనోరథాలను పూర్తిచేసి తీరుతామనీ, జీహాద్ ప్రారంభిస్తామనీ మీరు అనవరతంగా ప్రచారం సాగిస్తున్నారు. పరిహద్దుల వద్దకు సైన్యాలను మేము కదిలించామంటే, దురాక్రమణ నివారణకోసం తగిన ఏర్పాట్లు చేసుకున్నామంటే, మీ ఈ ప్రచారమే అందుకు ముఖ్యకారణం. పాకిస్తాన్‌వల్ల ధురాక్రమణ సంభవించగల ప్రమాదం ఇలా కన్పిస్తున్నంతవరకూ, భారతదేశంలో ఏ ప్రభుత్వం అధికారంలో వున్నాసరే, ఆత్మరక్షణకు అవసరమైన చర్యలన్నీ తీసుకోక తప్పదు," అని నెహ్రూ స్పష్టపరిచారు.

"మీ తంతివార్తలవల్ల తెలుస్తున్న సారాంశం ఏమిటంటే, కాశ్మీర్‌మీద సైన్యాలను ప్రయోగించే అధికారమూ, హక్కు మీకు ఉన్నాయని మీరు భావిస్తున్నారు; అంతేకాదు అవసరమైతే అట్టి పని చేస్తామని మీరు స్పష్టంగా ధ్వనించారు కాశ్మీర్‌మీద పారాయుధబలాలను ప్రయోగిస్తామన్న మీతీర్పు చెదరింపు తీరాటిదికాదు. ఇది బహుకాలంనుంచి అనున్యూతంగా జరుగుతున్న ప్రచారం

ఈ సమావేశ ప్రారంభ కలిపుజ్జుమాన్ గారు చేసిన ప్రకటనకూడా ఇదేధోరణిలోవుంది. కాశ్మీర్ సమస్యనుఎట్లా పరిష్కరించాలి అన్న విషయంలో మన యిరువురి అభిప్రాయం ఒకదానికి ఒకటి పూర్తిగా విరుద్ధమని దీనివల్ల స్పష్టం అవుతున్నది

నిజానికి మనం ఇప్పుడు తేల్చుకోవలసిన అసలు సమస్యఏమి అంతి కతమైనది కాదు; అది అతి సరళమైనది కాశ్మీర్ వివాదమను, పరిష్కరించుకోవడానికి తిరిగి మనం యుద్ధానికి దిగాలా వద్దా అన్నదే మనం ప్రస్తుతంలో తేల్చుకోవలసిన ముఖ్య విషయం. కాశ్మీర్ విషయంలో మళ్ళీ యుద్ధానికి దిగకూడదని మా నిశ్చితాభిప్రాయం; కాని మీరు మాత్రం అట్టి హామీ ఏమీ ఇవ్వడానికి నిరాకరించారు

కాశ్మీర్ విషయమై ఐక్యరాజ్య సమితికి ఏయే హామీలను ఇచ్చివున్నామో వాటిని అన్నిటిని అక్షరశః పాలించడానికి భారత ప్రభుత్వం సిద్ధంగా వున్నది కాశ్మీర్ కమీషన్ చేసిన తీర్మానాలనుకూడా అమలు జరపడానికి మేము ఇప్పుడే కాదు ఎప్పుడూ సిద్ధమే కాని ఆ తీర్మానాలకు సంబంధించి కమీషన్ మాకు ఏ ఏ హామీలను అయితే చేసి వున్నదో వాటిని నెరవేర్చడానికి మీరు అంగీకరించారని కాశ్మీర్ కమీషన్ ఇచ్చిన వాగ్దానాలేవో అక్కడ స్పష్టంగా వుండనే వున్నాయి. ఇందులో మేము కల్పించిందిగాని, కొత్తగా అర్థం తీసిందిగాని యేమీ లేదు.

ఏది ఏమైనాసరే, కాశ్మీర్ ప్రజలు తమ భవిష్యత్తును తాము స్వేచ్ఛగా నిర్ణయించుకోవాలన్న మా వాగ్దానానికి మేము నిలబడి తీరుతాము.

మీరు మీ సైన్యాలను మా పరిహద్దులకు దగ్గరగా నిలిపి వుంచినందుకు నేను ఏమీ ఆక్షేపించలేదు. నేను చెప్పినదల్లా ఏమిటంటే, మీ సైన్యాలు మా పరిహద్దులకు చేతివాటు దూరంలో వున్నాయి గనుకనున్నూ, మీ దేశంలో అడ్డూ ఆపూ లేకుండా జీహాద్ ప్రచారం సాగుతున్నది గనుకనున్నూ మేము ఆత్మరక్షణకోసం తగిన జాగ్రత్తలుపడక తప్పదు, అని. జీలమూ, రావల్పిండి ఇండియాకు చాలాదూరంలో వున్నాయని మీరు సమర్థించుకో జూచారు, అది నిజమే కావచ్చు కాని మీరు ఏ ప్రాంతం మీద దాడిచేయడానికి నిరంతరమూ ఉద్యుక్తులవుతున్నారో ఆ కాశ్మీర్ యొక్క పరిహద్దులకు ఈ రెండు పట్టణాలు అతి దగ్గరలో ఉన్నాయన్న విషయం మేము మరచిపోలేం ప్రత్యర్థి సైన్యాలు ఎక్కడ బొదురుగా మోహరించి వున్నప్పుడు ఏ చిన్న సంఘటన జరిగినా మహాయుద్ధంగా ప్రజ్వలించవచ్చునంటూ మీరు ఒక వాక్యం ప్రయోగించారు ప్రస్తుతం మీ సైన్యాలు సరిగా ఎక్కడెక్కడ వున్నాయో మాకు తెలియదు. గాని మా సైన్యాలు మాత్రం ఏవీకూడా సరిహద్దుకు 20 మైళ్ళ దూరంలో ఎక్కడా లేవు కాబట్టి ప్రత్యర్థి సైన్యాలమధ్య మహాసంగ్రామం ప్రజ్వలించే పావకాశం యథాతథంగా మాకేమీ కన్పించడం లేదు మా సైన్యాలు మీ మీద ఏ క్షణాన్నైనా విరుచుకుపడడానికి సిద్ధంగా వున్నాయనీ, ఏ చిన్న సంఘటనో ఆసరాగా చూసుకొని దండయాత్రకు దిగడానికి తయారుగా వున్నాయనీ, మీరు ఆరోపించారు. మీ ఈ ఆరోపణ ఎంతమాత్రం వాస్తవంకాదు; మామీదమీరు దాడిచేస్తే తప్ప మాకు మేముగా దండయాత్రకు దిగమని నేను అనేక పర్యాయాలు స్పష్టం చేసివున్నాను ఆ మాటే ఇప్పుడు మళ్ళీ అంటున్నాను

పాకిస్తాన్ దురాక్రమణకు సన్నాహాలు జరుగుతున్న జాడలే కన్పించిన తర్వాతనే మా సైన్యాలను మేము కదిలించడం జరిగింది ఇందుకొక తార్కాణంకూడా చెబుతాను జూలై 28 తేదీన పెషావర్ నుంచి ఒక పాకిస్తాన్ పటాలం రావల్పిండికు కదిలి వస్తున్నట్లు మాకు తెలియవచ్చింది ఈ రావల్పిండి అన్నది పూంచ్‌కి 15 మైళ్ల దూరంలోవుంది పాకిస్తాన్ ఈ సైన్యాలను కదిలించింది పూంచ్‌మీద దెబ్బతీయాలనే వుద్దేశ్యంతోనే నేగాని

(2-వ పేజీ చూడుడు)

తూ.గోదావరిజిల్లాలో కూడా వరదలు!

డెల్టా ప్రాంతంలో వేలాది ఎకరాలముంపు

అమలాపురం, ఆగస్టు 4: గత 15 రోజులుగా పరిసిన విపరీత వర్షాలవల్ల మధ్య డెల్టా ప్రాంతంలో అనేకవేల ఎకరాల పరిపాలం జలమయమైపోయింది మునుగనీరుపోయే పనలుపలేక నీరంతా అలాగే నిలచిఉన్నది కొన్ని ప్రాంతాలలో మాత్రమే నాటు పొద్యంగా కన్పిస్తున్నది. పైర్లకు అపారనష్టం వాటిల్లడంతో రైతులు చాలా ఆందోళన పడుతున్నారు తురగా పురుషోత్తం యం యల్. శీగారు యీ మధ్య తగిలిన కొన్ని గ్రామాలను చూచివచ్చినమీదట మా విలేఖరి వారిని కలుసుకోగా, రెండు తాలూకాలలో పొలాలు యిప్పటికీ నూడా జలమయమై ఉన్నవని, పంట పూర్తిగా పాడైపోయిందని అన్నారు.

సిక్కుపుణ్యక్షేత్రంపై పాక్ దాడి

భారతప్రభుత్వ అధిక్షేపణ

న్యూఢిల్లీ ఆగస్టు 4: పాకిస్తాన్ ఉపఖండంలో సిక్కు గురుద్వారా అన్నిటికంటె పెద్దదైన నాన్‌కానా సాహేబుపై జరిగి ఆదివారంనాడు పాకిస్తాన్ పోలీసులు దాడి చేసినందుకు తీవ్రమగు అసంతృప్తి అందజేయాల్సిందని భారత ప్రభుత్వంవారు కరాచీయందలి తమ హైకమిషనరును ఆదేశించినట్లు తెలుస్తున్నది ఈ సిక్కు గురుద్వారం మంది పాకిస్తాన్ పోలీసులు లైసెన్సులు కలిగి తుపాకులను కొన్ని తోటాలను మూడు తోటా బెల్టులను (నడికట్లు) తీసుకొనిపోయారు

జపాన్ శాంతిసంధి చర్చలలో ఇండియా బహుశా పాల్గొనదు'

ఫ్రెంచి వార్తాసంస్థ ఢిల్లీ విలేఖరి ప్రకటన

పారిస్, ఆగస్టు 4 "సెప్టెంబరు నెలలో శాన్‌ఫ్రాన్సిస్కోలో జరిగే జపాన్ శాంతిసంధి సమావేశంలో ఇండియా పాల్గొనడం సంభవంకా"దని న్యూఢిల్లీలోని ఫ్రెంచి వార్తా సంస్థ విలేఖరి వ్రాశాడు.

ఆవిలేఖరి ఇంకా ఇలా వ్రాశాడు - "జపాన్ శాంతిసంధి ముసాయిదాపట్ల తన అభిప్రాయాలను భారతప్రభుత్వం ఇటీవల అమెరికాకు తెలియపరిచింది అనిఅమెరికా ప్రతిపాదనలకుభిన్నంగా ఉన్నవి. వాటిని అమెరికా నిరాకరించడం తథ్యం. ఢిల్లీలోని అధికార వర్గాలవారు ఈ విషయంపై వ్యాఖ్యానించడంలేదు. జపాన్ శాంతి సంధిపై సంతకం చేయడానికి నిశ్చయించేపక్షములో జపాన్‌తో ప్రత్యేకంగా మరొకసంధి జరుపుకొనడానికి ఇండియా ఇష్టపడవచ్చును. లేకజపానుతో యుద్ధ పరిస్థితి అంతంచేసి, అంతటితో పరిష్కరించవచ్చుకూడా."

నష్టపరిహారాల వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 4. క్రిందటియుద్ధకాలంలో జపాన్‌లోని ఇండియా ఆస్తులకు నష్టం సంభవించినది. అందుకుగాను జపాన్ చెలించవలసిన మొత్తము నష్టపరిహారాలకు సంబంధించిన లెక్కలను టోకియోలోని భారతి ప్రభుత్వ ప్రతినిధివర్గం శీఘ్రమే తయారుచేస్తున్నట్లు కేంద్ర వాణిజ్యశాఖ తరఫున ప్రకటించినది.

ఫిలిప్పీన్సుప్రతిపాదననిరాకరణ

మనిలా, ఆగస్టు 4: జపాన్ శాంతిసంధి ముసాయిదాలో ఫిలిప్పీన్సుకు జపాన్ నష్టపరిహారాలు చెల్లించాలనే షరతు చేర్చాలంటూ ఫిలిప్పీన్సు ప్రతిపాదించినది ఆ ప్రతిపాదనను అమెరికాప్రభుత్వం "నిరాకరించివేశే"నని "మనిలా డెయిలీ బులెటిన్" నేడు ప్రకటించినది. ఈ తగాదాను అంతర్జాతీయ న్యాయస్థానానికి నివేదించడానికి కూడా అమెరికా సమ్మతించలేదని ఇక్కడి అమెరికన్ రాయబారి ఫిలిప్పీన్సు అధ్యక్షుడు క్వెరినోకు నిన్న తెలియపరిచారట

ఇండియా, పాకిస్తాన్, బర్మా ఇండోనీసియాల సమావేశం

జకార్తా, ఆగస్టు 4 జపాన్ శాంతిసంధిపై ఇండోనీసియా సంతకంచేసేది, లేనిది అంతిమంగా ప్రచురింపబడే ముసాయిదాపై ఆధారపడి ఉంటుందని ఇండోనీసియా విదేశాంగశాఖ కార్యదర్శి నేడు ఇక్కడ ప్రకటించారు

ఆగస్టు 7వ తేదీని ఇండోనీసియా ప్రతినిధివర్గంతో రంగూన్‌లో సమావేశం జరపవలసినదని ఇండియా, పాకిస్తాన్, బర్మాలను ఇండోనీసియా ప్రభుత్వం ఆహ్వానించినదని ఆయన చెప్పారు ఈ సమావేశంలో జపాన్ శాంతిసంధిపై చర్చలు జరుగుతవి ఈ ఆహ్వానానికి బర్మా కొంతా సమాధానం ఇవ్వలేదట తిరిగినంత వ్యవధిలేని కారణంపై ఇండియా, పాకిస్తాన్‌లు కూడా పాల్గొనలేకపోతే, ఆఖరి ముసాయిదా ప్రచురింపబడిన తరువాత తమ వాలుగు దేశాలు జకార్తాలో సమావేశం జరపగలవని కూడా ఆయన ప్రకటించారు

22 దేశాల సమ్మతి

వాషింగ్టన్, ఆగస్టు 4 జపాన్ సంధి ఒడంబడిక విషయమై జపాన్ శాన్‌ఫ్రాన్సిస్కోలో జరిగే సమావేశానికి హాజరౌతానని 22 దేశాలు ప్రత్యుత్తరాలు పంపాయనీ, కాని రష్యా వద్దనుంచి మాత్రం ఇంతవరకు సమాధానం లేదని అమెరికా విదేశాంగశాఖ నిన్న ప్రకటించింది.

సంజాయిషీ చెబితేనే తిరిగి కేసాంగ్ చర్చలు

టోకియో, ఆగస్టు 5: కేసాంగు ప్రాంతం తాటస్థ్యాన్ని భంగపరచినందుకు కమ్యూనిస్టులు "సంతృప్తికరమైన సంజాయిషీ" చెప్పే పర్యంతం కొరియా యుద్ధం విరమణ సంభాషణలలో సమితి ప్రతినిధులు పాల్గొనరని సమితి సర్వసైన్యాధిపతి జనరల్ రిడ్జివే నేడు ప్రకటించారు

తెల్లవారుజామున 8 గంటల వరకు జరిగిన సమావేశానంతరం జనరల్ రిడ్జివే ఒక ప్రత్యేక ప్రకటన చేశారు దానిలో స్థూలవిధంగా ఉన్నది కేసాంగు ప్రాంతం తాటస్థ్యాన్ని భంగపరచినందుకు కమ్యూనిస్టులు సంతృప్తికరమైన సంజాయిషీ చెప్పి, ఇకముందు అట్టి పుల్లంఘన జరుగదని హామీ ఇచ్చేవరకు యుద్ధవిరమణ సంభాషణలు కొనసాగించడానికి సమితి అంగీకరించదని జనరల్ రిడ్జివే స్పష్టం చేశారు

కమ్యూనిస్టు సైన్యాధిపతులకు ఇనరల్ రిడ్జివే పంపిన సందేశంలో జలా ఉన్నది.—"నిన్న కేసాంగులో యుద్ధవిరమణ సంభాషణలు జరుగుతున్న ప్రదేశానికి సుమారు 100 గజాల దూరంలో ఒక సాయుధ కమ్యూనిస్టు పదాతి సైన్యదళం కనపడినది కేసాంగుకు చుట్టూ అయిదుమైళ్ల దూరంలో ఉన్న ప్రాంతాన్ని తటస్థంగా పరిగణించవలసినదని కోరుతూ జూలై 18వ తేదీని నేను మీకు సందేశం పంపాను మీ అంగీకారంపై కేసాంగు ప్రాంతం తటస్థమని ప్రకటించడం జరిగినది ఇప్పటిచర్య మీ వాగ్దానాలకు, నేను లోగడకోరిన హామీలకు విరుద్ధం ఈ చర్యకు మీరు తగిన సంజాయిషీ చెప్పే పర్యంతం సమితి ప్రతినిధులు సమితి బలాల ఆక్రమణలో ఉన్న ప్రాంతంలోనే ఉంటారు"

(2 వ పేజి చూడుడు)

ఆస్సాం పశ్చిమ బెంగాల్ ప్రశాంత పరిస్థితి

పాకిస్తాన్ పత్రికల అసత్య ప్రకటనల ఖండన

న్యూఢిల్లీ, ఆగస్టు 4: అస్సాం, త్రిపురా ప్రభుత్వాల రికార్డులను షిలాంగ్ నుండి అస్సాములోని సురమీ తమురైన లోతిట్టు ప్రాంతాలకు తరలిస్తున్నారని, సబ్ డివిజనల్ ఖజానాను, ఇతర ముఖ్యమైన కాగితాలను అస్సాములందలి కరీమ్‌గంజ్ నుండి ఇదివరకే తరలించారని పాకిస్తాన్ పత్రికలు ఇటీవల ప్రచురించిన వార్తలు కేవలం నిరాధారములని భారతప్రభుత్వంవారు నేడు ప్రకటించారు. "పాకిస్తానులో బిగించిన పిడికిళ్లతో ప్రజలు ఈగరిగింపులు జరుపుతుండడంవల్లను దీపాలు ఆర్పివేయడంవల్లను యుద్ధవాతావరణ మేర్పడింది. అస్సామ్ పశ్చిమ బెంగాలులో యిట్లుగానే వాతావరణము ప్రశాంతంగా వున్నది' అని ప్రభుత్వంవారు తమ ప్రకటనలో చెప్పుతున్నారు.

షేక్ అబ్దుల్లా డా॥ గ్రాహం చర్చలు

శ్రీనగర్, ఆగస్టు 4 కాశ్మీర్‌లో ఐక్యరాజ్య సమితి ప్రతినిధి డా॥ ఫ్రాంక్ గ్రాహం నేటి పాయంకాలము కాశ్మీర్ ప్రధాని షేక్ మహమ్మద్ అబ్దుల్లాగారిని వారి భవనంలో దర్శించి 85 నిమిషాలు మాట్లాడారు. కాశ్మీర్ సంస్థానానికి రెండవసారి వచ్చినవారి తర్వాత డా॥ గ్రాహం షేక్ అబ్దుల్లాగారిని కలుసుకోవడం ఇదే మొదటిసారి. మొదటిసారి వచ్చినప్పుడు ఆయన కాశ్మీర్ ప్రభుత్వం వారి అతిథిగా వున్నాడు. ఇప్పుడు ఆయన ప్రభుత్వ అతిథి కాడు కేవలం ఉదయం ఆయన, తన బృందంతో కరాచీకి బయలుదేరి వెళ్లుతున్నాడు

లార్డ్ జోయ్యాఖ్య

కలకత్తా, ఆగస్టు 4. "ఉభయపక్షాలవారు రాజకీయ నేతృత్వంతో, సామరస్యంతో వ్యవహరిస్తే, కాశ్మీర్ సమస్యను సులభంగా పరిష్కారంచేసుకోవచ్చును ఇండియా పాకిస్తాన్లకు భవిష్యత్తంతా ముందే వుంది ఈ 2 దేశాలూ శాంతి సామరస్యాలతో కలిసిమెలిసి జీవించగలవని నిశ్చయిస్తున్నాను. యుద్ధం అంటే ఏమిటో అనుభవంవున్న వారు ఎవరూ యుద్ధాన్ని వాంఛించరు" అని బ్రిటన్‌లార్డు ఛాన్సలరు లార్డు జోయిట్ ఈ వేళ యిక్కడ అన్నాడు.

పెర్షియా పెట్రోలు సమస్యగురించి ప్రశ్నించగా, ఈసమస్యను పరిష్కరించడానికి భాగస్వామ్య పద్ధతి ఎంచుకుని అవలంబించకూడదో తమకు అర్థంకాకుండా వున్నదని అన్నాడు

ప్రజలకు ఉపయోగంలేని నేటి కంట్రోల్సును రద్దుచేయాలి

ప్రజాపార్టీ కేంద్రసంఘ తీర్మానం: భాషారాష్ట్రవిచారణకు ప్రత్యేకసంఘం వీర్పడాలని సూచన

న్యూఢిల్లీ, ఆగస్టు 4 "ప్రస్తుతం కంట్రోల్సు అమలు జరుగుతూవున్నపద్ధతి ధనికులకు, దొంగ వ్యాపారులకు మాత్రమే లాభదాయకంగా ఉంటున్నది. సామాన్యప్రజలకు ఈ కంట్రోల్సు ఏమీ ప్రయోజనకరంగా లేవు లంచగొండితనం, దొంగవ్యాపారం అభివృద్ధి చెంది ప్రజల నైతికపతనానికి దారితీస్తున్నవి ప్రమాదాలు ఎన్ని ఉన్నా ఈ పరిస్థితుల్లో కంట్రోల్సును తొలగించి స్వేచ్ఛా వ్యాపారాన్ని ప్రోత్సహించడమే మంచిది" అంటూ అఖిలభారత కిసాన్, మజ్దూర్ ప్రజాపార్టీ కేంద్ర సంఘం తీర్మానించింది

కంట్రోల్సును రద్దు చేయాలన్న తీర్మానంతోపాటు, భాషా రాష్ట్ర నిర్మాణవిషయమై శ్రద్ధగా ఆలోచించాల్సిన సమయం ఆసన్నమైనదంటూ, ఈ సమస్య పరిశీలనకు ఉన్నతాధికారుల సంఘం ఒకటి ఏర్పాడాలని ప్రజాపార్టీ కేంద్రసంఘంవారు సూచించారు.

కృపలానీగారి అధ్యక్షతను పార్టీ కేంద్రసంఘం నిన్న, ఇవాళ ఇక్కడ సమావేశమైంది. సంఘం అయిదుగురు సభ్యుల్లో కేలప్పన్ తప్ప మిగతా వలుగురూ, డాక్టర్ పి పి ఘోష్, శ్రీ ప్రకాశం, రఫీ అహమ్మద్ కిద్వాయ్, పాదిక్ అలీగార్లు, ఈ సమావేశాలకు హాజరైనారు. కేలప్పన్ బదులు దామోదరమీనన్ ఈ సమావేశాల్లో పాల్గొన్నారు.

నూనె సమస్యపై చర్చలు మొసాదిక్ వ్యాఖ్య

టెహరాన్‌కు ప్రతినిధి వర్గం రాక

టెహరాన్, ఆగస్టు 4 పర్షియాకు వ్యతిరేకమైన పద్ధతిని బ్రిటన్‌తో ఒడంబడికలు జరుపుకోవడం కన్న రాజీనామా ఇవ్వడం తనకిష్టమని ప్రధాని డాక్టర్ మహమ్మద్ మొసాదిక్ ఈ రోజున సెనేట్‌లో ప్రకటించారు.

దక్షిణ పర్షియాలోని నూనెగనులలో నూనె ఉత్పత్తి చేయడానికి ఆంగ్లో-ఇరానియన్ నూనెసంస్థకు ఉన్న హక్కుల్ని పర్షియా ప్రభుత్వం రద్దుచేసినట్లు కూడా ఆయన ప్రకటించారు. డాక్టర్ మొసాదిక్ ఇంకా ఇలా చెప్పారు "పర్షియాలోని నూనె పరిశ్రమను జాతీయపరుచేస్తూ ప్రభుత్వం ఈ ఏడాది మార్చి 20 వ తేదిన ఒక చట్టం చేసినది. ఆ చట్టాన్ని బ్రిటిష్ ప్రభుత్వం గుర్తించినది. అందువల్లనే నూనె సంస్థ హక్కుల్ని రద్దుచేయడమైనది. ఇక పర్షియాలో నూనె ఉత్పత్తి చేసే హక్కు పర్షియా ప్రభుత్వానికి మాత్రమే ఉన్నది.

నూనెపరిశ్రమ జాతీయపరం చేస్తూ పర్షియా ప్రభుత్వం జారీచేసిన చట్టాన్ని గుర్తించిన కారణంచేత, అంతర్జాతీయ న్యాయస్థానానికి బ్రిటన్‌లో గడపెట్టుకున్న దరఖాస్తు అర్థంలేదనీ, పర్షియా ప్రధాని ఉపకార్యదర్శి డాక్టర్ కుస్సేన్ ఫతేమీ నేడు ప్రకటించారు. అందువల్ల బ్రిటన్ త్వరలో తన దరఖాస్తు ఉపసంహరించు కుంటుందని ఆశిస్తున్నట్లుకూడా ఆయన చెప్పారు.

బ్రిటిష్ ప్రతినిధుల రాక

పర్షియా ప్రభుత్వంతో రాయబారాలు జరిపే బ్రిటిష్ ప్రతినిధి వర్గం వారు లండన్‌నుండి విమానంలో నేడిక్కడికి చేరుకున్నారు లార్డ్‌ప్రివీసీల్ రిచర్డ్ స్టోక్స్ వారికి రాయబరు వారికి విదేశాంశాఖ్యంపద్ద పర్షియా ఆర్థిక శాఖామంత్రి అలీవరస్తే, బ్రిటిష్ రాయబార కార్యాలయోద్యోగులు స్వాగతించారు. బ్రిందటివారం హారిమన్ తోకలసి లండన్ వెళ్లిన బ్రిటిష్ రాయబారి సర్ ఫ్రాన్సిస్ షెప్పర్డు కూడా అదేవిమానంలో టెహరాన్ వచ్చారు

బ్రిటిష్ ప్రతినిధులు టెహరాన్ రావడానికి కారణమైన హారిమన్ గతరాత్రి ఇలా ప్రకటించారు: "తిరిగి పర్షియానుండి బ్రిటిష్‌వారు మూడవ పర్యాయం జరిగేటట్లు చేయడమే ఈ రాయబారాల లక్ష్యం" తన ప్రయత్నాల పట్ల బ్రిటిష్ ప్రభుత్వము, పర్షియా ప్రభుత్వము అవలంబించిన వైఖరికి వాటి తోడ్పాటుకు ఆయన తన కృతజ్ఞత వెలిబుచ్చారు.

ట్రూమన్ హర్షం

వాషింగ్టన్, ఆగస్టు 4. నూనెగనుల వివాదానికి సంభాషణలు పునః ప్రారంభించడానికి బ్రిటన్, పర్షియాలకు అంగీకారం కుదిరినందుకు అమెరికా అధ్యక్షుడు ట్రూమన్ నేడు హర్షం వెలిబుచ్చారు. ఈ సందర్భంలో టెహరాన్‌లోని అమెరికన్ రాయబారి డాక్టర్ హెన్రీ గ్రేడీ తన ప్రత్యేక ప్రతినిధి ఎవరెల్ హారిమన్ చేసిన కృషి తనకు చాల సంతృప్తి కరంగా ఉన్నదని ఆయన ప్రకటించారు.

బెర్లిన్‌లో యువజన సమ్మేళనం

స్కాటిష్ యువకుల ప్రదర్శన

వియన్నా, ఆగస్టు 4 తూర్పు బెర్లిన్‌లో రేపు ప్రారంభమయ్యే ప్రపంచ యువజన సమ్మేళనంలో పాల్గొనేందుకు 800 మంది స్కాటిష్ యువకులు ఆస్ట్రియానుంచి బయలుదేరగా పరిమాస్టుపద్ద అమెరికన్ అధికారులు వారిని అటకాయించారు. ఎందుకు అధిక్షేపణగా ఈ యువకులు ఆస్ట్రియాలో ఫ్రెంచిఆక్రమిత మండలంలో కిట్జ్‌బ్యూక్‌లో వున్న బ్రడవ్ కన్వేటుపద్ద ప్రదర్శన జరిపారు.

లండన్‌నుంచి యువజన ప్రతినిధుల ప్రయాణం

లండన్, ఆగస్టు 4 తూర్పు బెర్లిన్‌లో జరిగే ప్రపంచ యువజన సమ్మేళనానికి హాజరయ్యేందుకుగాను లండన్‌నుంచి ఈ వేళ వెయ్యిమంది యువజన ప్రతినిధులు బయలుదేరారు ఇందులో దాదాపు 8 వ వంతుమంది ఆఫ్రికన్లు.

సైన్యాల సంసిద్ధత

బెర్లిన్, ఆగస్టు 4. తూర్పు బెర్లిన్‌లో ప్రపంచ యువజన సమ్మేళనం జరిగే 15 రోజులూ పశ్చిమ బెర్లిన్‌లని బ్రిటిషు ఫ్రెంచి, అమెరికన్ సైన్యాలు అన్ని అనాంతి రాలకు సిద్ధంగా సమాయత్తం చేసి వుంచబడినాయి

ఆడినోర్ విజ్ఞప్తి

బాన్, ఆగస్టు 4 తూర్పు బెర్లిన్‌లో రేపు జరిగే ప్రపంచ యువజన సమ్మేళనాన్ని బహిష్కరించవలసిందిగా పశ్చిమ జర్మనీ ఛాన్సలరు డాక్టర్ కొన్రాడ్ ఆడినోర్ పశ్చిమ జర్మనీ యువకులకు ఈ వేళ విజ్ఞప్తి చేశాడు యువకులచేత తమమీద తిరుగుబాటు చేయించడానికి కమ్యూనిస్టులు తమ తంత్రాలను పన్నారని ఆయనఅన్నాడు.

'త్వరలోనే అన్నపస్త్రాల కొటకం తీరిపోతుంది'

ఎన్నికల్లోకాంగ్రెస్‌నేబలపర్చాలని తెనాలితాలూకాలో చంద్రమౌళి సంజీవరెడ్డిగార్ల ఉద్బోధ

తెనాలి, ఆగస్టు 8: "శాస్త్రీయ మైన కష్టాలవల్ల నిస్పృహపడకండి. ఇక కొద్దికాలంలో యీ కష్టాలన్నీ గడచి గట్టెక్కుతాము ఈతాలుగెండ్లలోను కాంగ్రెసు ప్రభుత్వం ప్రజాహిత కార్యాలెన్నో సాధించింది. అయినా జీవితానికి ప్రధానావసరములైన కొన్ని వస్తువులు ముఖ్యంగా ఆహార కరువు యేర్పడినందువల్ల, జన సామాన్యం ప్రతికూలతకు విమర్శకు చెవియొగ్గుతున్నట్లున్నది ఈ ఆహార కరువు కేవలం మానవ కల్పితమైనది కాదు స్వతః దేశం ఆహారం విషయంలో స్వయం సమృద్ధం కాకపోవడం, దీనికితోడు వరదలు భూకంపాలు వచ్చి పడడం యిందుకు ముఖ్యకారణం కాంగ్రెసు ప్రభుత్వం, ఆహార విషయంలో దేశాన్ని స్వయం సమృద్ధంచేయడానికి పెద్దపెద్ద ప్రాజెక్టులని శ్యాణానికి పూనుకొన్నది ఇక కొద్ది కాలంలో యీ బాధ నివృత్తి అవుతుంది" అని మదరాసు ప్రభుత్వ హైనిక స్వపరిపాలన శాఖామంత్రి గౌ॥ కల్లూరి చంద్రమౌళి ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు నీలం సంజీవరెడ్డి గారలు యీ 1,2, తేదీలలో తెనాలి తాలూకా పర్యటన సందర్భంలో ఆయా గ్రామాలలో జరిగిన బహిరంగ సభలందు ప్రజలను ఉద్బోధించారు ప్రతిగ్రామంలో ప్రజలు, మేళతాళాలతో ఊరేగించి జాయకులను ఘనంగా సత్కరించి, కాంగ్రెసు సంస్థకు విరివిగా విరాళాలిచ్చారు

ఈ సంచార కార్యక్రమంలో జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు అలపాటి వెంకట్రామయ్య, కార్యదర్శిఆర్ వీరారెడ్డి వెలువాటి సీతారామయ్య, పురుషోత్తం శ్రీరాములు, అనసు రామిరెడ్డి కాసు బ్రహ్మానందరెడ్డి, పుట్టా సుబ్బయ్య, అయినరావు, మంతెన వెంకటరాజు, రామసేని నారాయణ మర్రి సురవారెడ్డి, కొల్లూరు కొటయ్యచౌదరి చిట్టిసేని అచ్చయ్య కొత్తపల్లి ఉమామహేశ్వరరావుగారలు పాల్గొన్నారు

చంద్రమౌళి, సంజీవరెడ్డి గారలు, గుంటూరు జిల్లాలో పర్యటనను యీ తాలూకాతో ప్రారంభించి దలచి, యీ 1 వ తేదీని ఉదయం మద్రాసు నుండి యిచ్చటికివచ్చి ఉదయమే ఇంటూరు గ్రామం వెళ్ళారు గ్రామ ప్రజలు మేళతాళములతో జాయకులకు ఘనస్వాగతి మిచ్చారు. సంజీవరెడ్డిగారు, ఆంధ్రరత్న గ్రంథాలయం తెరచారు. అందులోనే చంద్రమౌళిగారి చిత్రపటాన్ని ఆవిష్కరించారు. గ్రంథాలయంముందు మంతెన వెంకట్రాజాగారు కత కొన్నెగురవేశారు. పేదప కొట్రగడ్డవారి హైస్కూలులో మంతెన వెంకట్రాజాగారి అధ్యక్షతన బహిరంగసభ జరిగింది పంచాయతీబోర్డు తరఫున అధ్యక్షులు కొట్రగడ్డ విశ్వనాథంగారు సంద్రమౌళి సంజీవరెడ్డిగారలకు స్వాగత పత్రాలను సమర్పించారు పొదులతరఫున దంటు రాజగోపాలంగారు, బోర్డు హైస్కూలుతరఫున కస్తూరి సీతారామయ్యగారు స్వాగతపత్రాలనుయిచ్చారు గ్రామం తరఫున రాష్ట్రకాంగ్రెసుకు 1116/- లు విరాళమివ్వబడింది

సభలో చంద్రమౌళిగారు ప్రసంగిస్తూ జాలుగుసంవత్సరాల తరువాత, రాష్ట్రకాంగ్రెసుకు ప్రభుత్వానికి పాత్రుకలయడం సంతోష దాయకమని అన్నారు ఈ నాలుగు సంవత్సరాలుగ ప్రభుత్వం నిర్వహించిన కార్యక్రమాలను వివరిస్తూ ప్రభుత్వంలో లోపాలేమైనా ఉంటే సంస్కరించాలి గాని విసుగుచెందరాదని అన్నారు పంచాయతీబోర్డులవిషయం చెబుతూ గ్రామాల అభివృద్ధికి పంచాయతీబోర్డులు కృషిచేయాలని హెచ్చరించారు సంజీవరెడ్డిగారు ఉపన్యసిస్తు యిలా అన్నారు "దేశం స్వతంత్రమైనాలు గేండ్లయింది జీవిత ధారములైన తిండి బట్ట కరవేర్పడడంతో, యీ నాలుగేండ్లు తాము న్నది స్వరాజ్యంలో నేఅన్నభావం, జనసామాన్యానికితట్టక పోవచ్చు ఒకవేళ తట్టినా యెందుకీ స్వరాజ్యం అని బాధపడవచ్చు కాని ఒక్కటి గమనించాలి స్వరాజ్యం వచ్చే రావడంతో వేకష్టాలన్నీ పోవు ప్రస్తుత ఆహారకరవుకు కారణం, మనకు ధాన్యం సరఫరాచేసే యితర దేశాలు యుద్ధంలో పలిగిపోయాయి. మన దేశంలోనూడా పంటతగ్గిపోవడం వరదలు, భూకంపాలు రావడం సంభవించిది దీనికితోడు జనాభా పెరగడం అందుకనే అమెరికా, కెనడా దేశాలను ఆహారధాన్యాలకై అర్థించవలసి వచ్చింది ఇలా శాశ్వతంగా పరాయిదేశాలపై ఆధారపడిఉండడం అసాధ్యమైన పని గనుక, ఆహారం విషయంలో దేశాన్ని స్వయంసమృద్ధి మొనర్చాలనే సంకల్పంతో, ప్రభుత్వం పెద్దపెద్ద ప్రాజెక్టుల నిర్మాణానికి పూనుకొన్నది తుంగభద్రా ప్రాజెక్టు దాదాపు పూర్తిఅయింది కొద్ది కాలంలో కొన్నిలక్షల యకరాలు సాగులోకి వస్తుంది భవాని ప్రాజెక్టు ఆపక్కనగూడా తయారు అవుతున్నది మిగతా ప్రాంతాలలోని ప్రాజెక్టులు గూడా కొద్ది కాలంలో తయారు కావస్తున్నవి

కనుక ప్రస్తుత ఆహారకరవుకుగల కారణాలను, యీ కరవు నివారణకు ప్రభుత్వం చేస్తున్న కృషిని గమనిస్తే ఆహారకరవుకు ప్రభుత్వాన్ని నిందించడం అన్యాయమని ప్రతివారికి తెలుస్తుంది.

త్వరలో ఎన్నికలు జరుగబోతున్నవి ఈ ఎన్నికలనిమిత్తం ఎన్నో పార్టీలు పుడుతున్నవి. మూడోదీ కోపంతో, రంగా, ప్రకాశంగారలు కాంగ్రెసునుండి వైదొలగిపోయారు అయితే వారు ఒకర్ని ఒకరు రాబట్టుకోవడంతోనే సరిపోతున్నది.

ప్రకాశం రంగాగారల ప్రజాపార్టీ యీ ఎన్నికలలో పాల్గొంటే, పూర్వం 'పీపిల్స్'పార్టీ అయినట్లే అవుతుంది. కాంగ్రెసు మహాసంస్థ. అందు మీరు గణించవలసింది వ్యక్తులు గాదు వ్యక్తులు అస్థిరముగాని సంస్థలు శాశ్వతములు కాబట్టి అలాంటి లోపాలుంటే సంస్కరించుటకో తప్పుగాని సంస్థను నాశనం చేయరాదు." కనుక మీరంతా కాంగ్రెసుకు బలపర్చాలి అని రెడ్డిగారన్నారు. అల్పాహార విందు అనంతరం చంద్రమౌళి సంజీవరెడ్డిగారలు పొదులూరు వెళ్లారు.

పొదులూరు

గ్రామప్రజలు, చంద్రమౌళి సంజీవరెడ్డిగారలకు ఘనస్వాగతి మిచ్చారు పంచాయితీబోర్డు తరఫున అన్నపరెడ్డి సుబ్బారెడ్డిగారు స్వాగతపత్రం సమర్పించి, ప్రదేశ్ కాంగ్రెసుకు 1116/-లు విరాళమివ్వబడినది. అనంతరం జరిగిన బహిరంగసభలో చంద్రమౌళిగారు మాట్లాడుతూ ప్రస్తుత రాజకీయ పరిస్థితులను, మన మీ జిల్లా కాంగ్రెసు సంగతి చంద్రమౌళి కాంగ్రెసులో పనిచేసే కృషలవినంటి నాయకులు, కాంగ్రెసు వదలి, ప్రజలు చేరు అవడం సులువుగాలేదన్నారు. సంజీవ రెడ్డిగారు మాట్లాడుతూ ప్రదేశ్ కాంగ్రెసు పంపినది ప్రజలు విరివిగా విరాళాలివ్వాలని విజ్ఞప్తిచేశారు రంగాగారి హుంకారములో బలేగాళ్ళు, యీ డబ్బు, సర్వమంగా వినియోగపరచ బడునని చెప్పారు.

ఎన్నికల విషయం ప్రస్తావిస్తూ ప్రజా ప్రభుత్వాన్ని సుస్థిరత చేసుకోవడానికి అంతా కాంగ్రెసును బలపర్చాలని విజ్ఞప్తి చేశారు. స్థానికకాంగ్రెసు నాయకుడు మొవ్వా వీరారెడ్డిగారి అభివందనాలతో సభ ముగింపబడింది.

అల్పాహార విందు అనంతరం చంద్రమౌళి, సంజీవరెడ్డిగారలుసపరివారంగా చుండూరు వెళ్ళారు

చుండూరు

వాసిభూషణ రెడ్డిగారి నాయకత్వాన మేళతాళాలతో ప్రజలు నాయకులకు స్వాగతమిచ్చి 30 జతల ఎడ్లను పూన్చిన బండిపై ఊరేగించి కాంగ్రెసు నాయకులపట్ల తమ భక్తి ప్రపత్తులను ప్రదర్శించారు. గ్రామంలో జరిగిన బహిరంగ సభకు మంతెన వెంకట్రాజు గారు అధ్యక్షతవహించారు పంచాయితీబోర్డు తరఫున వాసిభూషణరెడ్డి గారు జాయకులకు సన్మాన పత్రము సమర్పించారు గ్రామం తరఫున 1116/-రూ॥ లు కాంగ్రెసు నిధికి విరాళమివ్వబడింది పరిసరగ్రామమైన కొరుమారు వారి పాలెం తరఫున కొల్లి వరపాలెడ్డిగారు 200/-లు లు కాంగ్రెసు నిధికి విరాళ మిచ్చారు తరువాత సభలో, చంద్రమౌళి సంజీవరెడ్డి వారలు ప్రసంగిస్తూ పల్లె ప్రాంతాల అభివృద్ధిని కాంగ్రెసు తప్పనుకో పార్టీ సాధించలేదనీ కనుక వచ్చే ఎన్నికలలో కాంగ్రెసును బలపరచండని విజ్ఞప్తి చేశారు చంద్రమౌళిగారి గౌరవార్థం విందార్పాటు చేయబడింది. అనంతరం జాయకులు వలివేరు గ్రామానికి వెళ్లారు

వలివేరు

గ్రామ ప్రజలు, మేళతాళాలతో నాయకులకు ఘనస్వాగతి మిచ్చారు. పంచాయితీబోర్డు అధ్యక్షులు అప్పిరెడ్డిగారి యింట్లో విందు యేర్పాటు చేయబడింది. గ్రామమధ్యలో ప్రత్యేకంగా నిర్మింపబడిన పందిరి క్రింద మంతెన వెంకట్రాజాగారి అధ్యక్షతన సభ జరిగింది. పంచాయితీ బోర్డు తరఫున సన్మానపత్రం సమర్పింపబడింది గ్రామప్రజల తరఫున 1000/-లు కాంగ్రెసునిధికి విరాళమివ్వబడింది మంత్రి చంద్రమౌళిగారు సభలో ప్రసంగిస్తూ, గ్రామాల అభివృద్ధికి పంచాయితీలు కృషిచేయాలని ఉద్బోధించారు. ప్రతి చిన్న పనికి ప్రభుత్వంపై ఆధారపడతగదన్నారు. పల్లెలకు, పేద ప్రజానీకానికి, రైతులకోసమే మాతృసంస్థవంటి కాంగ్రెసును గెలిపించాలని విజ్ఞప్తి చేశారు సంజీవరెడ్డిగారు మాట్లాడుతూ, ఆహార వస్త్రములు కరవు నివారణకు ప్రభుత్వం చేస్తున్న కృషిని వివరించారు. కాంగ్రెసు సంస్థ విషయమై ప్రస్తావిస్తూ రంగా, ప్రకాశంవంటి నాయకులు యీ సంస్థను విడనాడి పోవడం విచారకరమని, అయితే వెదరింపులకు జడియిడం అసంభవమని ఎంతమంది వల్లినా, కాంగ్రెసు సంస్థ చిరస్థాయిగా మనగలదని అన్నారు అనంతరం, చంద్రమౌళి సంజీవరెడ్డిగారలు పపరివారంగా యడ్లపల్లి గ్రామం వెళ్లారు

యడ్లపల్లి

గ్రామప్రజల తరఫున అలపాటి వెంకటరామయ్యగారి నాయకత్వాన బ్యాండుబాయిద్యాలతో జాయకులకు స్వాగతివ్వబడింది. గాంధివిగ్రహం వద్ద, మంతెన వెంకట్రాజాగారి అధ్యక్షతన బహిరంగసభ జరిగింది చంద్రమౌళి, సంజీవరెడ్డిగారలకు పంచాయితీబోర్డు తరఫున సహకారసంస్థ తరఫున పాతరెడ్డిపాలెం తరఫున సన్మానపత్రాలు సమర్పింపబడినవి గ్రామం తరఫున ప్రదేశ్ కాంగ్రెసుకు అలపాటి వెంకట్రామయ్యగారు 1116/-రు లు విరాళం యిచ్చారు చంద్రమౌళిగారు ప్రసంగిస్తూ, యీ గ్రామానికి చేయగల పౌకర్యాలన్నీ చేయజాలకపోయినందుకు విచారం తెలిపారు సంజీవరెడ్డిగారు మాట్లాడుతూ, చిన్నచిన్న సంస్థానాలన్నింటిని ఏకంచేసి భారతదేశాన్ని సుస్థిరం చేసిన సర్దార్ పటేలుకు జోహార్లర్పించారు

కమ్యూనిస్టులను విమర్శిస్తూ, తెంగాలులో మొదటిరోజు 85 లక్షల మంది చచ్చిపోతున్న సమయంలో, బ్రిటిష్‌వారికి మిత్రులుగా మెలగినవారే యిప్పుడు నెహ్రూ ప్రభుత్వాన్ని నిందిస్తూ, పనెమ్మలు ప్రారంభించి ప్రభుత్వాన్ని పడగొట్టాలని ప్రయత్నిస్తున్నారని అన్నారు. కాంగ్రెసుతరఫున మరో పార్టీకి ఓటు చేసి, ఓటు హక్కు వృథా చేసుకొన్నట్లేనని అన్నారు.

రాత్రి మన్నె సత్యనారాయణగారి యింట్లో విందార్పాటు చేయబడింది అనుకుపాడు అనగా 8 వ తేదీన చంద్రమౌళి సంజీవరెడ్డిగారలు దుగ్గిరాల గ్రామం వెళ్లారు.

దుగ్గిరాల

స్థానిక కాంగ్రెసు జాయకుడు పెనిగళ్ల సత్యనారాయణగారి నాయకత్వాన, బ్యాండు బాయిద్యాలతో ప్రజలు స్వాగతమిచ్చారు. గ్రామప్రజల తరఫున, హైస్కూలు ఉపాధ్యాయుల తరఫున, సన్మానపత్రాలు సమర్పింపబడినవి. గ్రామంతరఫున మన్నెగళ్ల సత్యనారాయణగారు 1116/-రు. లు కాంగ్రెసుకు విరాళం యిచ్చారు. పెనుముడి, చిలకలపూడి గ్రామస్థులు 500/-లు విరాళమిచ్చారు బోర్డు హైస్కూలులో నీలం సంజీవరెడ్డి గారు చంద్రమౌళిగారి చిత్రపటాన్ని ఆవిష్కరించారు. సభలో చంద్రమౌళిగారు ప్రసంగిస్తూ, ప్రభుత్వం ప్రజలు కోరినే భాగం కోవాలని అన్నారు. కాంగ్రెసు స్వరాజ్యం సంపాదించిపెట్టిన సంస్థ ఇది ప్రజాసంస్థ అంతా కాంగ్రెసుకే బలపర్చాలని అన్నారు.

సంజీవరెడ్డిగారు ఉపన్యసిస్తు దుగ్గిరాల బలరామకృష్ణయ్యగారు కాంగ్రెసులో తిరిగి ప్రవేశించడం సంతోషదాయకమని అన్నారు. బలరామకృష్ణయ్యలాంటి మిత్రులు తమతప్పు తెలుసుకొని కాంగ్రెసులో తిరిగి చేరినందుకు వారిని అభినందిస్తున్నాను అని అన్నారు. "రంగాగారు ఏదో కొత్త పార్టీ పెట్టి దానికి ఆయన అధ్యక్షుడై కార్యదర్శిని ఎవరినో ఒకరిని తీసుకొంటే అయనకు చాలు" ఇలా వ్యక్తి ప్రాధాన్యంతో పార్టీలను యేర్పాటు చేయడం దేశానికి అరిష్టదాయకమైనవని. ఇప్పటికి దేశంలో 17 పార్టీలున్నాయి ఎన్నికలఅనంతరం యివన్నీ అంతరించవచ్చు, మిలిచేది ఒక్కకాంగ్రెసు మాత్రమే" అని రెడ్డిగారు హెచ్చరించారు జంపాల వరసింహం గారి సందడాలతో సభ ముగిసింది.

తిరువాటి ఉభయులూ మైదంపూడికి వెళ్లారు గ్రామస్థులు 501/- రు లు కాంగ్రెసుకు విరాళమిచ్చారు. చంద్రమౌళి, సంజీవరెడ్డి గారలు సభలో ప్రసంగిస్తూ బీదవాళ్ల పరిస్థితి బాగుపడ్డప్పుడే దేశం బాగుపడ్డట్టని కాంగ్రెసు ప్రభుత్వం బీదప్రజల నీతి బాగుపరచుటకు పూనుకున్నదని బీదవారంతా కాంగ్రెసు సమ్మతులని అన్నారు. తిరువాటి పెరికలపూడి వెళ్ళారు.

పెరికలపూడి

గ్రామప్రజలు చంద్రమౌళి, సంజీవరెడ్డిగారలకు స్వాగతమిచ్చి కాంగ్రెస్ నిధికి 701/- లు విరాళమిచ్చారు సభలో సంజీవరెడ్డిగారలు మాట్లాడుతూ, కాంగ్రెసుకే బలపర్చండని విజ్ఞప్తిచేశారు గోగులపాటి కృష్ణమూర్తి గారేర్పాటుచేసిన అల్పాహార విందులో పాల్గొని పెదపాలెం వెళ్ళారు. గ్రామప్రజలు పుతుం బాక శ్రీరాములుగారి నాయకత్వాన స్వాగతమిచ్చారు హైస్కూలు భవనం ఎదుట ప్రత్యేకంగా నిర్మింపబడిన పందిరిలో మంతెన వెంకట్రాజాగారి అధ్యక్షతన సభ జరిగింది. సభకు స్థానిక ప్రభుత్వోద్యోగులు, పెద్దకుందేలు ప్రజలు వచ్చారు పొదుల తరఫున చంద్రమౌళి సంజీవరెడ్డిగారలకు పూరా శ్రీనివాసరావుగారు సన్మానపత్రాలను సమర్పించారు గ్రామస్థుల తరఫున వాళిరెడ్డి వెంకటప్పయ్యగారు 1000/-లను చినపాలెం తరఫున పెమ్మసాని కమలేశ్వరరావుగారు 1116/- లను రెడ్డివాగి రెడ్డిగారు 445/- గ్రామ కాంగ్రెసు 10/- లు న్నూ రేపేంద్రపాడు తరఫున చల్లపల్లి అదెయ్యగారు రూ. 800/-లన్ను పెదకొండూరు తరఫున నూతక్కి శ్యామలరావుపాలెడ్డిగారు 50/- పెదకొండూరు తరఫున ఒక్కపాని సత్యనారాయణగారు 500/- రామచంద్రపురం కర్రి వెంకటరెడ్డిగారు116/-లు పేరులపాలెం తరఫున 116/-లు మరి కొందరు ప్రముఖులు కాంగ్రెసు నిధికి విరాళాలు సమర్పించారు సభానంతరం లాంచీలో కృష్ణాపదిజాటి మంత్రిగారు, ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు సపరివారంగా వల్లభాపురం వెళ్లారు పంచాయితీబోర్డు అధ్యక్షుడు లంకిరెడ్డి లక్ష్మారెడ్డిగారు సన్మాన పత్రమును, గ్రామం తరఫున రు 1116/-లున్నూ సమర్పించారు

అచట జరిగిన సభలో పాల్గొని అనంతరం ముప్పనగ్రామం వెళ్లారు కొసు బ్రహ్మానందరెడ్డిగారి అధ్యక్షతన బహిరంగసభ జరిగింది వర్షం కురుస్తున్నప్పటికి ప్రజలు విశేషంగా సభకు వచ్చారు పంచాయితీబోర్డు తరఫున సన్మానపత్రం గ్రామం తరఫున 801/-లు సమర్పింపబడినవి

స్థానిక రైతు ప్రముఖుడు బొంతు బసివిరెడ్డిగారు చంద్రమౌళి సంజీవరెడ్డి గారలకు అల్పాహారవిందుచేసి కాంగ్రెసు నిధికి 116/-లు విరాళ మిచ్చారు అదటినుండి తూములూరు వెళ్లారు. గ్రామం తరఫున మర్రి సురవరెడ్డిగారు 1116/-లు కాంగ్రెసుకు సమర్పించారు. పంచాయితీబోర్డు తరఫున స్వాగతపత్రం సమర్పింపబడింది సభలో చంద్రమౌళి, సంజీవరెడ్డిగారలు ప్రసంగిస్తూ, కాంగ్రెసు అదర్శాలను విశదపరచారు అటమండి కొల్లిపరగ్రామం వెళ్లారు. అనుకు రామిరెడ్డిగారు గ్రామం తరఫున సన్మాన పత్రమును రు. 1116/-లు కాంగ్రెసు నిధికి సమర్పించారు స్థానిక హైస్కూలు ఆవరణలో సభ యేర్పాటు చేయబడింది

ఆమరువాడు అనగా 8 వ తేదీ ఉదయం చంద్రమౌళి, సంజీవరెడ్డి గారలు రేపల్లె తాలూకాలో పర్యటన కార్యం బయలుదేరి వెళ్లారు.

జనరల్ రిడ్జివే చర్య

(1 వ పేజీ తరువాయి)

తటస్థ ప్రాంతంలో సాయుధపదాతి సైన్యదళం ఉన్నట్లు వచ్చిన వార్తలను పరిశోధించడానికి కమ్యూనిస్టులు నిన్న బాగ్దాదం చేరారని తెలుస్తున్నది.

రిడ్జివే ప్రకటనలో ఇంకా ఇలా ఉన్నది:

"కేసాంగ ప్రాంతంలో సాయుధ కమ్యూనిస్టు చైనికులు ఉన్న విషయం ఫొటోగ్రాఫులవల్లను, షీల్డ్ క్లాస్‌వల్లను అని ఋజువయినది"

తిరిగి సంజాయిషీ చెప్పకుని, తిరిగి అట్టి చర్యలు జరుగకుండ కమ్యూనిస్టులు హామీ ఇచ్చినట్లయితే వారితో సంభాషణలు పునః ప్రారంభించడానికి సమితి ప్రతినిధులు సంసిద్ధంగా ఉన్నారని రిడ్జివే తెలియపరిచారు కమ్యూనిస్టు సైన్యాధిపతులు సమాధానానికై విరోధిస్తున్నట్లుకూడా ఆయన తన సందేశంలో వ్రాశారు.

అడ్మిరల్ జాయ్ సందేశం

సమితి ప్రతినిధివర్గ నాయకుడు అడ్మిరల్ జాయ్ ఈరోజున ప్రధాన కమ్యూనిస్టు ప్రతినిధి జనరల్ నామ్ ఇర్‌కు రేడియో టెలిఫోన్ ద్వారా ఒక సందేశం పంపారు దానిలో సమితి ప్రతినిధులు ఉన్న తావిరోధాలు ఉత్తర్వులేవీ పర్యంతం సమితి రక్షణ శ్రేణి వెనుకకే ఉంటారని ఆయన తెలియపరిచారు. జనరల్ రిడ్జివే కమ్యూనిస్టు సైన్యాధిపతులకు వైర్‌లెస్ ద్వారా పంపిన సందేశం పరిశీలించమని కూడా జనరల్ నామ్ ఇర్‌ను ఆయన కోరారు.

ఉత్తరకొరియా వ్యాఖ్య

లండన్, ఆగస్టు 8

కేసాంగులో జరుగుతున్న యుద్ధ విరమణ సంభాషణలపై వ్యాఖ్యానిస్తూ ఉత్తరకొరియా కేంద్ర వార్తాసంస్థ ఇలా ప్రకటించినది:— "యుద్ధ విరమణ సంభాషణలు సఫలంకావాలనే కోరిక అమెరికన్ ప్రతినిధులకు లేదు అందువల్లనే రాయబారాలను భగ్నం చేసే ప్రయత్నంలో వారు ఎన్నో పర్యాయాలు కమ్యూనిస్టులను లేదరం పడడం జరిగినది. ఈ రాయబారాలలో ఉభయపక్షాలవారికి సమానమైన హక్కులు ఉండాలనే సిద్ధాంతాన్ని కూడా వారు అతిక్రమించారు ఇదే దృక్పథంతో ఉత్తర కొరియాయందు కొంతభాగాన్ని చిలదీసే ప్రయత్నంలో అడ్మిరల్ జాయ్ తిట్టడ ప్రాంతాన్ని నిర్మాణానికి కొన్ని ప్రతిపాదనలు చేశారు. కొరియాలో దురాక్రమణ చర్యలు కొనసాగించి దూరప్రాచ్యంలో తీవ్రత విషమింపచేయడమే అమెరికా లక్ష్యం."

కమ్యూనిస్టు ప్రతినిధుల వైఖరి

టోకియో, ఆగస్టు 4: ఈ రోజున కేసాంగులో జరిగిన యుద్ధవిరమణ సంభాషణలలో కూడా కమ్యూనిస్టు ప్రతినిధుల వైఖరి మార్పుపొందలేదని నేడిక్కడి అధికారిక్యా ప్రకటన జరిగినది. ఉభయపక్షాలవారికి సంతృప్తికరమైన విధంగా తటస్థప్రాంతం ఏర్పాటు చేయడానికై సమితి ప్రతినిధులు కొత్తప్రయత్నాలు చేశారనీ, అవికూడా నిరర్థకమైనవని ఆ ప్రకటనలో ఉన్నది కేసాంగప్రాంతంలో సాయుధ కమ్యూనిస్టు సైనికులు ఉండడంపై అడ్మిరల్ జాయ్ తన ఆక్షేపణ తెలియపరిచారట. అనంతరం సంభాషణలను వాయిదా వేయడమైనది

88 వ అధికారిక లేఖకు ఉత్తరంగా ఇప్పటి యుద్ధరంగాన్ని అనుసరించి, తటస్థప్రాంతం ఏర్పాటు చేయడానికి సమితి ప్రతినిధులు చేసిన ప్రతిపాదనను కమ్యూనిస్టు ప్రతినిధివర్గ నాయకుడు జనరల్ నామ్‌ఇర్ నిరాకరించినట్లు బకైజా వార్తాసంస్థ ఈరోజున ప్రకటించినది

లియాఖత్ అలీఖాన్‌కు నెహ్రూ సమాధానం

(1-వ పేజీ తరువాయి)

మరో అందుకు అయివుండడానికి వీలు లేదు కాగా, ఇవి జరిగిన కొద్దిరోజులకు అనగా జూలై 8 వ తేదీన, ఈ విషయాన్ని మేము ఐక్యరాజ్యసమితి పరిశీలకులకు నివేదించాము జూలై 7 వ తేదీకి పటాలం రవల్పిండి చేరుకుంది. అంతవరకు మా సైన్యాలను మేము కదిలించనే లేదు మా సైన్యాలను కదల్చడానికి ప్రారంభించిన తేదీ కూడా చెబుతాను. అది జూలై 10-పరిహద్దులదరికి సైన్యాలను మేము కదిపామంటే అది కేవలం ఆత్మరక్షణ కోసమే అని నిరూపించడానికి ఇంతకంటే వేరే తార్కాణం అవసరం" అని పండిట్ నెహ్రూ స్పష్టంచేశారు

కాలనీటి పంపకం తగాదా విషయమై మీరు చేసిన ఆరోపణకూడా అసందర్భంగానే వుంది. యీ విషయమై మేము చేసిన ప్రతిపాదన నిర్దిష్టంగా వుండడమేగాక అభిప్రాయ భేదాలుఉన్నట్లే ఏంచెయ్యాలో అదికూడా అందులో మేముసూచించివున్నాము. మా ప్రతిపాదనను మీరు మారుమాట లేకుండా తిరస్కరించడంవల్ల ఆ సూచనను మేము విపులీకరించడానికి కూడా అవకాశం లేకపోయింది.

ఈ కాలనీటి తగాదా, కాందిశీక ఆస్తి వివాదం ఈ రెండు సమస్యలనుకూడా పక్షమైన న్యాయవిచారణకు వదలడానికి మేము ఇప్పటికీ సిద్ధంగానే వున్నాము.

ఇక మేము మీకు విన్నవించుకోగోరుతున్న ఆఖరుమాట ఏమిటంటే, శాంతిఅన్నది ముష్టి ప్రదర్శనాలతోను జోహార్ ప్రచారంతోను దురాక్రమణకు దిగుతామంటూ బెదిరింపడంవల్లనూ

రాష్ట్రవార్తలు

తిరుత్తని

ఈ ఊరువారిది శ్రీసుబ్రహ్మణ్యేశ్వర స్వామివారి ఆడికృత్తిక తెప్ప-ఉత్సవాలు, గత 27 వ తేదీ నుండి 8 రోజుల పాటు వైభవంగా జరిగాయి. అన్ని ప్రాంతాలనుండి వేలాదిగా యాత్రికులు వచ్చి స్వామివారికి పూలకావడులు, పాలకావడులు తెచ్చి సమర్పించి అర్చనలు చేశారు యాత్రికుల మూలంగా 50 వేల రూ లు సమకూరినట్లు తెలుస్తున్నది. యాత్రికులకు ఆరోగ్యాదివసతులు కల్పించుటలో, పంచాయతీ బోర్డు అధ్యక్షుడు డి. మునిరత్నం నాయుడు, ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు సత్యనారాయణ గారలు ప్రత్యేకశ్రద్ధతీసుకొన్నారు. యాత్రికులకు తమవసతులు కల్పించుటలో దేవాలయాధికారి జి. దొరస్వామిగారు మంచి యేర్పాట్లు చేశారు. దక్షిణరైల్వే అధికారులు యాత్రికుల సౌకర్యార్థం ప్రత్యేకంగా రైళ్లు బడిపారు స్థానికబోర్డు హైస్కూలు బాలభటులు 70 మంది- యాత్రికులకు విశేషంగా తోడ్పడ్డారు

కొత్తపేట

పుత్తూరు తాలూకా గ్రామోద్యోగుల సంఘ సమావేశము గత 25 వ యీ గ్రామంలో శ్రీ జయంతి టాకీసునందు జరిగినది శ్రీ వి దొరస్వామి మొదలిగాడు తాత్కాలిక అధ్యక్షులుగా ఎన్నుకొనబడిరి. కొన్ని తీర్మానముల అనంతరం కార్యవర్తివగ రంలో ఆగస్టు 19 తారీకున సర్వసభ్య సమావేశము జరుపుటకు తీర్మానించడమైనది

ఆత్మకూరు

ఈగ్రామము (కర్నూలుజిల్లా) లో శ్రీ మార్కండేయ ఎయిడెడ్ హయ్యరు ఎలిమెంటరీ స్కూలు ప్రారంభోత్సవము యీ 23 వ తేదీ ఉదయము జరుపబడినది గ్రామములోని అన్ని ప్రాథమికపాఠశాలల ఉపాధ్యాయులు బాల బాలికలు కలసి ఊరేగింపు జరిపారు తిరుపతి మాతృ పాఠశాల భవనమున యీ రెండు స్కూళ్ల డిప్యూటి ఇన్స్పెక్టరుగారగు శ్రీ వి. యస్ పోమయ్యగారి అధ్యక్షతక్రింద బహిరంగసభ జరిగింది. స్కూలు మేనేజరు శ్రీ యస్ రామచంద్రయ్యగారి వందన సమర్పణముతో సభముగిసింది

ప్రొద్దుటూరు

వ్యాపార సమాస్థాల సంఘ సమావేశం గత 29 వ బొగ్గవరపు సుబ్బరాయుడుగారి యింట ముత్యాల రంగయ్యగారి అధ్యక్షతను జరిగింది వి ఎస్. ఆచార్యగారు కార్మికసంస్థల అవశ్యకతను గూర్చి ప్రసంగించారు పాపులు 8 గంటలు మాత్రమే పనిచేటట్లు, మధ్యాహ్నపు విశ్రాంతి పాపులు ఉద్యోగులకు తప్పక ఇవ్వగలట్లు చూడమని లేబర్ ఇన్స్పెక్టరుగారిని కోరుతూ తీర్మానం చేశారు

ఈ తాలూకా పోషలిస్టుపార్టీ సమావేశం. పి. హెచ్ పద్మనాభ శాస్త్రిగారి అధ్యక్షతను జరిగింది. ప్రత్యేక ఆహ్వానం పోజరైన కడపజిల్లా పోషలిస్టుపార్టీ పహాయ కార్యదర్శి వి. ఎస్. ఆచార్యగారు పోషలిస్టుల ఎన్నికల ప్రణాళికాంశాలను వివరించారు. ఎన్నికలలో పోషలిస్టుపార్టీ అభ్యర్థులచే పోటీచేయించేందుకు నిర్ణయించి, యిందుకుగాను ప్రజలబద్దనుండి భాగ్యమెంత సొమ్మును సేకరించాలని తీర్మానించారు

లక్కిరెడ్డిపల్లి

భారతి స్కౌట్సు, గైడ్స్ సంఘం, కడపశాఖ వారి యీ జనవ్యాప యిక్కడ రాష్ట్ర సంయుక్త నిర్వాహక కమిషనర్ వి. సుబ్రహ్మణ్యంగారు అనంతపూరు గంగమ్మగుడిలో క్లబ్ మాస్టర్ శిక్షణ కేంద్రం పడిపారు గత 23 వ డా॥ ఆర్. తిప్పారెడ్డిగారు యీ కేంద్రాన్ని ప్రారంభించారు పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టరు ఆర్ సూర్యనారాయణగారు పతాక ప్రతిష్ఠ చేశారు ప్రేక్షకులకుగాను, 28 వ కార్యక్రమములు ఏర్పాటు చేశారు భారతి స్కౌట్సు సంఘ అధ్యక్షుడు పి వి వేకౌ సందమూర్తి (జిల్లాకలెక్టరు) గారి అధిపత్యాన సభ జరిగింది స్కౌటు పుద్యమి ఆదర్శాలను గూర్చి వి వేకౌ సందమూర్తిగారు ప్రసంగించారు రాయచోటి బోర్డు హైస్కూలు విద్యార్థుల సేవకు ప్రశంసాపత్రాలను శ్రీమతి లక్ష్మి వి వేకౌ సందమూర్తిగారు పంచిపెట్టారు. జిల్లా కమిషనర్ పై ఆదినారాయణరెడ్డి, అసిస్టెంటు కమిషనరు ఎం గోపాలస్వామినాయుడు, జిల్లా కార్యదర్శి డి. ఎ. కోల్ గార్లు పుపన్యసించారు. శిక్షణ ముగింపు సందర్భంలో స్కూళ్ల డిప్యూటి యిన్ స్పెక్టర్ కర్నూగారు బాలభటులకు విధులను గూర్చి హితవులు చెప్పారు.

కర్నూలు

మద్రాసు సర్కిల్ పోస్టల్ సర్వీసెస్ డైరెక్టరు ఎస్ ఎస్. అనంతకృష్ణన్ గారు యిక్కడకు వచ్చిన సందర్భంలో ఈ జిల్లా తంతి తపాలా శాఖ వుద్యోగులు గత సాయంకాలం వారి గౌరవార్థం విందు జరిపారు ఇక్కడ పెద్ద పోస్టాఫీసులో ఆదనపు సిబ్బందిని నియమించమనీ, తమ సంఘ భవన నిర్మాణానికి తగు సహాయం చేయమనీ సంఘ కార్యదర్శి అధికారిని కోరారు ఈ విషయాలను గూర్చి ఆలోచించగలమనీ, ప్రస్తుతం యిద్దరు సమాస్థాలను నియమించబోతున్నామనీ తెలిపారు జిల్లా పత్రికా విలేఖరులు అధికారిగారికి వినతి పత్రాన్ని సమర్పించారు.

ప్రభుత్వాధీన విద్యుత్ సంస్థలకు పరిహారం

స్థానిక సంస్థలకు మంత్రి గోపాలరెడ్డిగారి హితవు

కర్నూలు, ఆగస్టు 8: "విద్యుచ్ఛక్తి సంస్థలను జాతీయం చేయడానికి తలపెట్టిన పంచవర్ష ప్రణాళిక సమతరించి, రాష్ట్రంలో, ప్రైవేటు కంపెనీలు స్థానికసంస్థలు నిర్వహిస్తున్న విద్యుత్ సంస్థలను ప్రభుత్వం స్వాధీనం చేసుకొంటున్నది చట్టంలో విధింపబడిన నిబంధనల ప్రకారం సమపరిహారం చెల్లిస్తున్నది అయినా కొన్ని పురపాలక సంఘాలు, సమపరిహారం క్రింద ఎక్కువ మొత్తాలను సంపాదించాలన్న సంకల్పంతో హైకోర్టుదాకా వెళ్లవని స్థానిక సంస్థలు, ప్రభుత్వము, రెండూ ప్రజలకు సేవచేసే కాబట్టి సమపరిహారం విషయం అంత తీవ్రంగా గణించదగ్గది కాదు. ప్రస్తుతం యింతకన్నా నేనేమీ చెప్పజాలను" అని ఆర్థిక మంత్రి కొజవాడ గోపాలరెడ్డిగారు గత సాయంకాలం స్థానిక పురపాలక సంఘంవారి విజ్ఞాపనకు సమాధానమిస్తూ చెప్పారు

మంత్రి గోపాలరెడ్డిగారు విన్న మధ్యాహ్నం 3 ఉరవకొండనుండి యిటికి వచ్చారు. ప్రభుత్వోద్యోగులు, శాసనసభాసభ్యులు నిష్ఠి వెంకటసుబ్బయ్య, జి వెంకటరెడ్డి, స్థానికశాంగ్రెసు నాయకులు జి రామిరెడ్డి, మంచేర్ లేగ్, కె అంకిరెడ్డి, కొసుల తిమ్మయ్యగార్లు వారికి పుష్పమాలలు వేసి స్వాగతమిచ్చారు

సాయంత్రం, పురపాలక సంఘం వారు నిర్మింపదలచిన దుకాణాలకు బస్సుస్టాండులో శంకుస్థాపనచేశారు తిరువంతిరం, మునిసిపల్ హైస్కూలు హాలుకు వెళ్లి పురపాలక సంఘమువారిచ్చిన వినతిపత్రాన్ని స్వీకరించారు పండిరి పుల్లయ్యగారు వినతిపత్రాన్ని చదువుతూ, ప్రభుత్వంవారు 1946 లో విద్యుచ్ఛక్తికి సంబంధించిన యంత్రములు కట్టడములుస్వాధీనపర్చుకుంటూ చేసుకున్న ఒప్పందం మేరకు యింకా పురపాలక సంఘానికి రావలసి వున్న రూ లక్షలు యిప్పించాలనీ, నీటి సరఫరాకు రూ లక్షలు యిప్పించాలని మనుసుకొల్వ స్కీము ప్రధాన కార్యక్రమాల జాబితాలో చేర్చాలని మంత్రిగారిని కోరారు.

పాలారు ఆనకట్ట నిర్మాణానికి చిత్తూరు జిల్లాబోర్డు వ్యయం

మదనపల్లి ఆగస్టు 8 పాలారు పడిపై ఆనకట్టను కట్టేందుకు చిత్తూరు జిల్లావారు రు. 34,500/- యీయనిశ్చయించుకొన్నారు ఈ ఆనకట్ట నిర్మాణానికి రు 69 వేలు వ్యయం అంచనా వేయబడింది మిగిలిన రు 34,500/-లు మైసూరు ప్రభుత్వం భరిస్తుంది. మైసూరు మహారాజావారు యీ నెలలో పాలారు ఆనకట్టకు శంకుస్థాపన చేయనున్నారు

సంస్థానంలో రాజేన్‌బాబు కార్యక్రమం

హైదరాబాదు, ఆగస్టు 8 ఇండియా అభ్యర్థుడుగా రాజేంద్రప్రసాదుగారు ఈ నెల 29-వ తేదీవాడు హైదరాబాదుకు విజయం చేస్తున్నారు సంస్థానంలో వారు మొత్తం 6 రోజులుండి పంకల్పించుకొన్నారు రాజేన్‌బాబుగారు హైదరాబాదులో మూడు రోజులుండి, సెప్టెంబరు 1 వ ఔరంగాబాదుకు వెళ్లుతారు అక్కడ బొంబాయి ప్రజా విద్యా సంఘంవారి సిద్ధార్థ కళాశాల భవనాలకు శంకుస్థాపన చేస్తారు. తర్వాత అజంతా, ఎల్లోరాలు చూచుకొని 8-వ తేదీవాడు ఢిల్లీకి బాపసు వెళ్లి పోతారు.

మద్దికెర

కర్నూలుజిల్లా వెనుకబడిన జాతుల సంఘ అధ్యక్షుడు ఎస్. శంకరయ్యగారి అధిపత్యాన యిక్కడ గత 30 న బహిరంగసభ జరిగింది. తమ సంఘానికి రాజకీయాలతో సంబంధంలేదని శంకరయ్యగారు చెప్పారు. ఎస్ నాగప్ప (ఎం ఎల్. ఎ) గారు విమర్శించిన జాతులవారి కష్టాలను వివరించారు. ఆ సభలోనే పెరవలి పీర్కా అగ్రగ్రొక్కబడిన జాతుల సంఘాన్ని ఒకదానిని స్థాపించి దానికి అధ్యక్షుడుగా పి ఆంజనేయులు, కార్యదర్శిగా పి కృష్ణమూర్తిగారలను ఎన్నుకొన్నారు

గుంతకల్లు

గత 26 వ తేదీ పొట్టంకొలం అనంతపురం కలెక్టర్ టి జి జేక్వెస్ గారి అధ్యక్షతను జరిగిన బహిరంగ సభలో, పట్టణ వయోజన విద్యా సంఘం ఏర్పాటు చేయబడింది యీ సంఘానికి వి రామకృష్ణయ్యగారు అధ్యక్షులు, జి ఆర్ లింగంగారు ఉపాధ్యక్షుడు, మునిసిపల్ కమిషనర్ యస్. వి. జగ్గారావుగారు కార్యదర్శి.

మారాకపురం

48 గ్రామాలకు చెందిన 400 మంది పలకలు తీయారువేశి కార్మికులు గత 25 వ స్థానిక పశువుల మందిరంలో యక్కలి రామయ్యగారి అధ్యక్షతను సమావేశమైనారు. వెంకటగిరి రాజాగారితోనూ, వారి ఏజెంట్లతోనూ, తమ యిబ్బందుల నివారణకుగాను సంప్రదింపులు జరపటానికీ, ప్రభుత్వం వద్దకు రాయబారం పోయేందుకు 15 మంది సభ్యులతో ఒక సంఘాన్ని ఎన్నుకొన్నారు.

బొంబాయి లేఖ:

రాష్ట్రశాసనసభకు దాక్షిణాత్యుని ఎన్నుకొనే ప్రయత్నం

ప్రదేశ్ కాంగ్రెస్ తోడ్పాటుకు పాటిల్ హామీ

[ఆంధ్రపత్రిక విలేఖరి]

ఈ నగరంలో నివసించే దాక్షిణాత్యులలో నొకరిని ప్రాంతీయ శాసనసభకు ఎన్నుకోనటానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి

దాక్షిణాత్యులు సుమారు 60 మంది జులై 29వ మాతుంగాలోని ఆస్తిక సమాజ భవనమున సమావేశమైనారు ఆ సమావేశానికి ప్రత్యేకాహ్వానంపై ప్రాంతీయ కాంగ్రెసు సంఘాధ్యక్షులును, నగర మేయరును అగు ఎస్ కె పాటిలుగారు వచ్చారు. కాంగ్రెసు అభ్యర్థులను పార్లమెంటుకు, శాసనసభకు, మునిసిపల్ కార్పొరేషనుకు ఎన్నుకోవలసిన అవసరం కున్నదనియు, దాక్షిణాత్యులు చాల తెలివిగల వారనీ ఛాలకొలము గాంధిమహాత్ముని విశ్వసమును పొందియుండిన వారనీ అందరును ఏకమై తగిన అభ్యర్థులను నియోజించిన ప్రాంతీయకాంగ్రెసు సంఘము తోడ్పడగలదని పాటిల్ గారు చెప్పారు

"1946 లో శాసనసభకు రాజ్యాంగ పరిషత్తుకు ఎన్నుకోబడిన సభ్యులలో కొందరు అసమర్థులు అయినా గ్యలు ఉండిరని ఒప్పుకోవక తప్పదు. ఈసారైనను జాగ్రత్త మండవలెనని హెచ్చరించారు. రాగల ఎన్నికలకై, అభ్యర్థులను కాంగ్రెసువారు పరిందునపుడు ముఖ్యము గమూడుఅంశములనుగమనింపనిర్ణయించుకొన్నారు అని కాంగ్రెసునందు విశ్వాసము, అభ్యర్థియొక్క సమర్థత, అభ్యర్థియొక్క శీలము, జెయిలుకు వెళ్ళారా, దేశమునకు సేవచేశారా అన్న అంశమును మాత్రము గమనించుట అని చిలిము. తాలకు ణము లు గలవారిలో కొందరు ఎన్నుకొనబడి మూడా కాంగ్రెసునందు విశ్వాసమును వదలుకొనియో, అసమర్థులుగ నుండియో పద్గుణమును ప్రదర్శింపకయో దేశమునకు కాంగ్రెసునకు, నియోజకవర్గములకు అపాఖ్యతను కల్గించారు" అని పాటిలుగారు చింతించారు. ఈ చింత ప్రధానమంత్రి నెహ్రూగారికి, ఉపప్రధానమంత్రియు, పార్లమెంటరీ బోర్డు కధ్యక్షులునగునండిన పట్టాభి సీతారామయ్యగారికి ఉన్నది.

"కాపున పైన నుదటూరింపబడిన మూడు లక్షణములును కలిగిన అభ్యర్థులను దాక్షిణాత్యులు నియోజించుకొన్నచో కాంగ్రెసు అంగీకరింపక తప్పదు. కాంగ్రెసు కెలుపలనుండి మరియొక పక్షములో చేరిన కాంగ్రెసు అభ్యర్థులు కూసుపడరు. లోపల ప్రవేశించియే కాంగ్రెసును సంస్కరింపవచ్చును."

"కాంగ్రెసుకు, గాంధిమహాత్మునికి ప్రతికూలముగ నవేళ పంచవర్షమలుండి ఆక్షేపించుచుండిన డాక్టరు బి. ఆర్. అంబేద్కరుగారు రాజ్యాంగ పరిషత్తుకు కాంగ్రెసు సభ్యులచే కరింపబడ్డారు. రాజ్యాంగ పరిషత్తే పార్లమెంటుగ మారినపిమ్మట అంబేద్కరుగారు పార్లమెంటులో నుండి దేశమునకు సేవ చేస్తున్నారు. అని చెప్పారు.

అనంతరం పాటిలుగారు సభవారి వద్ద సెలవు పుచ్చుకొని వెళ్ళారు పిదప సభకు కె ఎస్. రామచంద్ర అయ్యరుగారు అధ్యక్షులుగ ఎన్నుకోబడ్డారు రామచంద్ర అయ్యరుగారు ప్రస్తుతము జ్యూడిషియరు జనరల్ ఇన్స్పెక్టరుగ్రుపుట జనరల్ మేనేజరుగ నున్నారు. వారు దాక్షిణాత్యులలో జాంబవంతులు

చర్చలు జరిగినవి. పాటిలుగారు సభకు వెచ్చి ఉపన్యసించినంత మాత్రాన దాక్షిణాత్యులందరు కాంగ్రెసు అభ్యర్థులనే వరింప నిశ్చయించుకొన్నట్లు తీర్మానమేదీ కాలేదనీ అధ్యక్షులు కొన్ని ప్రశ్నలకు జవాబుగా చెప్పారు.

జులై 29 సమావేశములో ముగ్గురు సమావేశకర్తలు ఎన్నికైనారు బాదరు, సూతంగ, పయాను ప్రాంతాలలో నుండే దాక్షిణాత్య (ఆంధ్ర, కన్నడ, కేరళ, తమిళ) సంఘాలకు ఒక్కొక్క దానికి ఇద్దరో ముగ్గురో ప్రతినిధులు చొప్పున నియోజితులైన పిమ్మట వారందరు కలిసి మరియేఇరువురు సభ్యులనో చేర్చుకొనినపిమ్మట ఏర్పడు కేంద్రసంఘము ఆలోచించి పార్లమెంటుకు, ప్రాంతీయ శాసనసభకు, ఫీఖరిఆఖరున జరుగనున్న మునిసిపల్ కార్పొరేషనుకు దాక్షిణాత్య ప్రతినిధులనుఅభ్యర్థులుగ నూచిస్తుంది

సెప్టెంబరు మధ్యకు రాజకీయ వాతావరణము నందు కొంతప్రవృత్తి యేర్పడునని, కాంగ్రెసు, సోషలిస్టు, ప్రజాపక్షముల బలాబలములు కొంత వరకు తెలియగలవనీ నిన్నటి సమావేశమునకు వచ్చినవారు ఆశించారు.

ప్రజాపార్టీ బలం

ఎన్నికలు ఏవిధముగ జరుగనున్నా మా ప్రజాపక్ష నాయకులకు ఆచార్య కె బి కృపలానీగారి గుజరాతుపర్యటనను వలన కొంతపంచలనము కలిగింది. కాని ప్రజాపక్షమునకు బలమే మీ ఏర్పడలేదు. కాంగ్రెసు ప్రతినిధులు కొందరు ధ్వజాభిప్రాయములను అంశము కాంగ్రెసుప్రజావళికి తెలిసి ఉన్నవా కాంగ్రెసును కాంగ్రెసు సిద్ధాంతాలను బలపరచలేనే గాని కాంగ్రెసును ధ్వంసము చేయరాదను అభిప్రాయమే బొంబాయి ప్రాంతీయము, ముఖ్యముగ గుజరాతుప్రాంతమున, దృఢముగ నాటుకొని పోయినది కడచిన వారమున ఆహార-వ్యవసాయ మంత్రి కే ఎం మున్షీగారు బొంబాయి నగరంలో వుపన్యసించినపుడు, అట్టిఅభిప్రాయమే స్పష్టమైనది.

బొంబాయి నగరమున ఏ రాజకీయ పక్షమువారుగాని ఇప్పటికి ఇంకను ప్రచారమున ఆరంభింపలేదు

పాకిస్తాన్ బెదరింపులు

పాకిస్తాను బెదరింపులు బొంబాయి ప్రాంతీయ ముసల్మానులకు ఆశ్చర్యమును, విషాదమును కలిగించినవి కొందరు భారతి ముస్లిముజాయకులు భారతిమంత్రివర్గము నందు తమకు ఆకుంఠితవిశ్వాసము కలదని ముఖ్యమంత్రి బి జి ఖేరుగారికిని, హోంశాఖామంత్రి మొరార్జీదేశాయి గారికిని తెలియజేశారు. హిందూ-ముస్లిము కలతలకు గడచిన ముప్పది సంవత్సరములలో బొంబాయి నగరం ఎంతో అపకీర్తిపొందియుండినను, యీ విపరీతపు పరిస్థితులలో ముస్లిములు భారతిపక్షమునే ఉంటారని, హిందువులలో నేకీభావముగిలిగి ఉంటారని తెలుంచుటకు వీలున్నది.

'యుద్ధ ప్రలాపాన్ని కట్టిపెట్టండి'

పాకిస్థాన్‌కు ఆంధ్ర జమయత్ నాయకుని హెచ్చరిక

కర్నూలు, ఆగస్టు 4 ఆంధ్రరాష్ట్ర జమయత్ ఉల్ ఉలేమా అధ్యక్షుడు మౌలానా నియుద్దీన్, నేడిక్కడి స్థానిక ముస్లింల బహిరంగసభలో ప్రసంగిస్తూ, భారతి పాకిస్థాన్ కలలలో శాంతి విచ్ఛిన్నంగాకుండా కాపాడేందుకు, పాకిస్థాన్ యుద్ధ ప్రచారాన్ని వెంటనే విరమించాలని హెచ్చరించారు

"ఇటీవల పాకిస్థాన్ ప్రధాని బెదరింపులు చూస్తే, జనుక హైదరాబాదులో కాశ్మీరుకీ బుకాయింపులు స్ఫురణకు వస్తున్నవి. ఇదివరలో రెండు పర్యాయములు భారతిముస్లింలు యీ దుష్ప్రచారాన్ని మోసపోయారు అందుకుతగ్గ ప్రతిఫలం అనుభవించారు ఇక యిప్పుడు పాకిస్థాన్ బీహార్ ప్రలాపానికి చెవియొగ్గి భారతి ముస్లిం ఎవరూలేరు. భారతదేశంలో సుఖజీవితం గడుపుతున్న ముస్లింలకు యీ ప్రలాపం అర్థరహితంగా కన్పిస్తుంది

భారతదేశంపై పాకిస్థాన్ గాని మరేవారైనాగాని, దురాక్రమణ జరిపినా రక్షించుటకు తమ ప్రాణాలను బలియిచ్చుటకు సర్వసంసిద్ధంగా ఉన్నారని గ్రహించాలి" అని నియుద్దీన్ ఉద్బోధించారు

కర్నూలుజిల్లా అధికారోత్పత్తిసంఘ సమావేశం

కర్నూలు, ఆగస్టు 8: జిల్లాఅధికారోత్పత్తి సంఘసమావేశం గత 81 వ యిక్కడ కలెక్టరు పి వి భూధవ రావుగారి అధ్యక్షతను జరిగింది. జిల్లా ఆహారసంఘాలు రద్దుచేయబడినందున యీ సమావేశంలో ఆహారానికి సంబంధించిన విషయాలలో కూడా చర్చలుజరుప వచ్చునని ప్రభుత్వమువారి ప్రకటనను కలెక్టరు చదివివినిపించారు. అందుమీదటసభ్యులలో పలువురు జిల్లాలకుసరఫరాచేపే విషయం తినటానికి వుపయోగకరంకానదని తెలిపారు. ప్రభుత్వం ఎవిధమైన పాటి నే వినియోగించు కోవాలి కాని పాటిబాగోగులు పాటించ వీలులేదని కలెక్టరుగారు సమాధాన మిచ్చారు. పాణ్యం ఎనుకపెద్దపల్లె ప్రాజెక్టుపనిర్-ప వంతూమాత్రమే పూర్తిఅయిందనీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు తెలిపారు. ఎస వ చెర్వుపల్లె చాలా అనారోగ్యకర ప్రదేశమైన కారణాన అక్కడకు కూలీలువిరిగిరా కాకున్నారనీ, యీ కారణంవల్ల నే పనిచురుకుగా జరగడం లేదనీఅన్నారు. కర్నూలు-కడప కాలువపెంబడి ఫలవృక్షాలు నాటటానికి అనుమతినిమ్మని పి. పి. రేపూరెడ్డిగారు కలెక్టరును కోరారు ఈ విషయంలో ప్రత్యేకతీర్మానంఅవసరమనీ ఎన్నలంలో ఎటువంటి నెట్టు నాటవలదనిందీ ముందు గా తెలిపితే యింజనీర్లు తదనంతరం వాటి విషయం ఆలోచించగలరనీ కలెక్టరుగారు సమాధానం యిచ్చారు ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయశాఖాధికారి, జిల్లా సహకారశాఖ డిప్యూటీ రిజిస్ట్రారు, ఎగ్జిక్యూటివ్ యింజనీర్లు తమతమ నివేదికలు చదివారు అన్ని చర్చలలోనూ ఎస్. జాగప్ప ఎం ఎల్. ఎ గారు పాల్గొన్నారు. (స్వ వి)

హైదరాబాదు, ఆగస్టు 8 హైదరాబాదు సంస్థానానికి ఆగస్టు నెలకు, 8 వేల టన్నుల గోధుమలూ, పెయ్యి టన్నుల బియ్యమూ కేటాయించినట్లు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రాజవాజేగారు నేటి పత్రికా గోష్ఠిలో విల్లడించారు.

బాలసరస్వతీ గ్రంథాలయ వార్షికోత్సవాలు

మహబూబ్ నగరులో సారస్వత కోలాహలం

హైదరాబాదు, జూలై 31: ఈ నెల 29, 30 తేదీలలో మహబూబు నగరం బాలసరస్వతీ గ్రంథాలయ వార్షికోత్సవాలు దిగ్విజయంగా జరిగాయి. ఈ ఉత్సవ సమావేశాల్లో తెలంగాణ వివిధ సారస్వతోపాసకులు కవులేకాక జిల్లాలోని వివిధ తాలూకాల కార్యకర్తలు, యువకరచయితలు కూడ పాల్గొన్నారు. స్థానిక మహిళామణులూ కూడ యెక్కువ సంఖ్యలో ఈ ఉత్సవంలో పాల్గొన్నారు

29 వ తేదీ ఉదయం గ్రంథాలయ భవనంలో జరిగిన ప్రథమ సమావేశంలో గ్రంథాలయాధ్యక్షులు యం శాంతాయణరావుగారు జిల్లా చారిత్రిక ప్రకక్తిని వివరించి పెద్దాడ రామస్వామిగారిని సభాధ్యక్షతన వహించవలసిందిగా ఆహ్వానించారు.

మరవరం ప్రతాపరెడ్డిగారు సమావేశాన్ని ప్రారంభిస్తూ ప్రాచీన ఆంధ్ర బాజ్మయంలోని వివిధ కవుల పోకడలను వివరిస్తూ, వారి రచనలను పదవండని యువకులను ప్రోత్సాహించారు.

గ్రంథాలయ కార్యకర్తలు గ్రంథాలయ భవనములకన్న గ్రంథములపట్ల, వాని సద్వినియోగముపట్ల దృష్టిసారించి శ్రద్ధతో పనిచేయాలన్నారు. ప్రజా గ్రంథాలయములను నిర్వహించు నిర్వహణ విషయం వివరిస్తూ అవి స్వాతంత్రంగా ఉండుటకు ట్రస్టీల నేర్పరచి వాటినిచట్టబద్ధంగా రిజిస్టరు చేయించి డబుముఖ్యమునిన్ని, లేకుంటేఅవి స్వార్థపరుల చేతుల్లో భ్రష్టం కావలసినవి అన్నారు.

సభాధ్యక్షులు తమ ప్రసంగంలో నేటి భిన్నాభిన్నమైన ఆంధ్రరాష్ట్రైక్యతకు, ఆవశ్యకతకు, ఉద్యమాలు, సత్యాగ్రహాలు చేయుటకు కూడ నేటి యువకులు సిద్ధం కావాలన్నారు.

ఆంధ్రుడు దేశంలో నేకాడు, యీ ప్రపంచంలో రుమూలల ఉన్నా, వాడు మన ఆత్మీయుడుగా ప్రతి ఆంధ్రుడూ భావించాలంటూ, సాగరయ (ఉత్తర పర్కారు) పార్వతీయ (కాయలసీమ) తైలంగులందరూ ఒక్కటే కావలసిన అగత్యాన్ని నిరూపించారు

అప్పుడప్పుడు వివిధ ప్రాంతములందలి విజ్ఞానవేత్తలను రావించి, సమావేశాలద్వారా వివిధ ఉత్తమ విషయములను తెలుసుకుంటూ, ప్రజానీకానికి తెలియ చేయాలన్నారు గ్రంథాలయ నిర్వాహకులు వారాని కొకసారయినా సభ్యులకు గ్రంథములను యిండ్లకు వెళ్ళి అందించేపద్ధతి అవలంబించియెడల స్త్రీలు గూడ విదుషీమణులు కావలభాగ్యం పట్టగలదన్నారు

ఆంధ్ర సారస్వత పరిషత్తు ప్రధాన కార్యదర్శి పులిజాల హనుమంతరావుగారు తమ ప్రసంగంలో అం. సా. పరిషత్తు వివిధ పరీక్షలద్వారానూ, వయోజన పాఠశాలల్లద్వారానూ తెలంగాణ పాలి మేరల్లో నేకాక బొంబాయి ఆంధ్ర ప్రాంతములందుకూడ విద్యాప్రచారమును, నిరక్షరాస్యతా నిర్మూలనము చేసిన విధాన విజయాలను విపులంగా వివరించారు

ప్రభుత్వ వైఖరిని గురించి ప్రసంగిస్తూ ప్రాంతీయ భాషయగు తెనుగు పట్ల విద్యాశాఖవారు తమ వక్ర వైఖరినే చూపుతున్నారన్నారు ప్రాథమిక పాఠశాలల్లో హిందీప్రవేశపెట్టడము అవసరం లేదన్నారు. పాఠ్యగ్రంథము నిర్ణయముపట్ల జరిగిన అందోళనను విచారణకు పెట్టు తామన్నారు విద్యాశాఖకు లేకపోయిందన్నారు.

దేవులపల్లి రామానుజరావుగారు తమ ప్రసంగంలో తెలంగాణ అంతటిలోకి నిన్న మొన్నటి వరకూ వివిధ పండితులకు, వివిధ దేశ పండిత విజ్ఞాన పోషణకో అవకరము లైన సంస్థానములన్నీ మహబూబు నగరము జిల్లాలోనే వుండెడివని ఈజిల్లా గర్వించవలసిన విషయం మన్నారు

వనుకటి కాలములో కవులు, పండితులు ఆనాటి రాజులకు, సన్మానాలకు పాత్రులై సన్మానించిన చంద్రశేఖర విలాసములు, లేకున్న చంద్రశేఖర విలాసములు సృష్టించినారంటూ, ఈనాడు కవులూ, రచయితలూ, పార్టీ, వర్గాల ఆవ్వాన ఆదరాలకు లొంగి, విశ్వశ్రేయమే కావ్యపు ఆదర్శమున్న ప్రాచీన సిద్ధాంతాలను భంగపరచవద్దని హెచ్చరించారు దేశాన్ని, జాతిని ఉత్తేజపద్ధతులపై పురస్కరించవలసిందిగా కోరారు

కప్పగంతుల లక్ష్మణశాస్త్రిగారువివిధ పత్రికలైన జిల్లాల విభిన్న ప్రాంతాలలో గ్రంథాలయాలు పలుమార్లు జనన మరణాలు పొందుతూ ఈ నాడు నామరూపాలు లేకుండా పోవుచున్నవంటూ భాషాభిమానులు, సారస్వతి సేవకులు వాటిని పునరుద్ధరించడం విధియై యున్నదన్నారు

దూపాటి వెంకటరమణాచార్యులు గారు మహబూబు నగరం జిల్లా ప్రాచీన వాఙ్మయ సంపదకు పుట్టినిల్లని వివరిస్తూ ప్రాచీనుల పవిత్రమైన శాసనపత్ర గ్రంథములు, శాసనములు సేకరించి గ్రంథాలయాల్లో భద్రపరచవలయునని విజ్ఞప్తి చేశారు.

పాయంత్రం కప్పగంతుల లక్ష్మణశాస్త్రిగారి అధ్యక్షతను కవిసమ్మేళనం జయప్రదంగా జరిగింది ఈ కవిసమ్మేళనంలో దూపాటి వెంకటరమణాచార్యులు, పులిజాల హనుమంతరావు, పెరవలి లింగయ్యశాస్త్రి, శేషపంతుల నృసింహశాస్త్రి, గడియారం రామకృష్ణశర్మ, సురవరం ప్రతాపరెడ్డి గార్లవంటి తెలంగాణా పండితి కవులే కాక జిల్లాలోని యువకరచయితలు కూడ పాల్గొన్నారు

రాత్రి జరిగిన మహబూబు నగరం జిల్లా ఆంధ్ర సారస్వత పరిషత్తు కార్యకర్తల సమావేశానికి దాదాపు 80 మంది వివిధ తాలూకా కార్యకర్తలు హాజరైనారు దేవులపల్లి రామానుజరావు, పులిజాల హనుమంతరావుగార్లు ప్రభుత్వము పరీక్షలు ఆమోదించిన విషయంలో వివిధ జిల్లా విద్యాశాఖాధిగార్లను తామకలనీ ప్రభుత్వపుటుద్దేశ్యాలందినదీ లేనిదీ తెలుసుకోవలసినదనీ తెలిపారు. పల్లెటూళ్ళలో విద్యావ్యాప్తి చక్కగా, విరివిగా జరుగుటకు పరిషత్తు కార్యకర్తలు, పరిషత్తు పరీక్షలలో ఉత్తీర్ణులైనవారు కృషిచేసి ఈ ప్రణాళిక చక్కగా సాగునట్లు కృషి చేయవలసిందని కోరారు

80 ఉదయం జిల్లా గ్రంథాలయ కార్యకర్తల సమావేశం గడియారం రామకృష్ణశర్మగారి అధ్యక్షతను జరిగింది దాదాపు 40 మంది వివిధప్రాంత కార్యకర్తలు పాల్గొన్నారు కార్యదర్శి అభినందనాలతో జయప్రదంగా సమావేశం ముగిసింది.

రావల్పిండి కుట్రకేసు

బహిరంగవిచారణ జరిపించమని పాక్ ప్రభుత్వానికి విజ్ఞప్తి

సికిందరాబాదు, ఆగస్టు 5: రావల్పిండి కుట్రకేసును బహిరంగం విచారించమని పాకిస్తాను ప్రభుత్వాన్ని కోరుతూ అభ్యుదయ వర్గానికి చెందిన 20 మంది హైదరాబాదు న్యాయకులు సంతకాలు చేసి ఒక సంయుక్త ప్రకటన చేశారు.

(1) స్పెషల్ ట్రిబ్యూనల్ విచారణ ఆపించి, సవ్యమైన బహిరంగ విచారణ జరిపించమనీ, కేసు మామూలు కోర్టులో జూరర్లీతోపాటుగా విచారించమనీ 2 తిమయి ప్రకటించిన డిఫెన్సు వకీలును పెట్టుకోడంతోనే డిఫెన్సులు అన్ని పోకార్యాలు కల్పించమనీ, 3. తిమప్రతివాదనలను తీయాదుచేసుకోవడానికి ముద్దాయిలకు తగినంత వ్యవధి, యివ్వాలనీ అన్యాయకులు తిమ ప్రకటనలో కోరారు.

ఈవిజ్ఞప్తికి సంతకంచేసిన వారిలో యస్. యం హైమూర్తి, జి. యం ప్రేమ్ మొదలైనవారున్నారు

మాజీ మంత్రుల కేసు మళ్ళీ వాయిదా

హైదరాబాదు, ఆగస్టు 4: హైదరాబాదు హైకోర్టు డివిజన్ బెంచి వారి ఆదేశానుసారం కొన్నాళ్ళపాటు ఆపియుంచబడి వుండిన మాజీ మంత్రుల కేసు విచారణను సదరు డివి

రేడియో

ఆగస్టు 7 మంగళవారం

విజయ వాణి

ఉ॥7 తెలుగువార్తలు 7-15 మద్రాసు (వి) వరకు 7-30 మద్రాసు వరకు 8 అంగ్లమున వార్తలు

మ॥ 12-30 మాధ్యమిక పాఠశాలా విద్యార్థులకు హిందీపాఠశాల మన వసతాంశము ఆకర్షణీయ ప్రసంగం ఎస్ జాయ్య 1 మద్రాసు (వి) వరకు 1-30 అంగ్లమున వార్తలు 1 40 హిందీలో వార్తలు 1-50 తెలుగువార్తలు మద్రాసు (వి) వరకు 2-15 ఉన్నత పాఠశాలా విద్యార్థులకు వారక కవిత్రయము ఎర్రాప్రగడ ప్రసంగం సంగీత కచేరీలు అప్పనపల్లి వసంగం 4 ప్రాథమిక పాఠశాలా విద్యార్థులకు నగరమున గాదల పెకింగ్ ప్రసంగం పి ఎస్ హోమముందరం బృందగానము స్మృతి చిహ్నములద్వారా చరిత్ర ఆలోచన ధర్మ శాసనములు ప్రసంగం

సా॥5 30 పి వి మ్యాలిక్కి 6 అంగ్లమున వార్తలు 6-10 ప్రాథమిక ప్రకటనలు వాణావరణము 6-20 శిశుమందిరి, (వి) ఆర్ జానకిరామ్ 6-30 గ్రామస్థుల కార్యక్రమం వ్యవసాయగోష్ఠి అడుగులే అందువా శాస్త్రి గీతం విశేషాలు ప్రకటనలు తరువు వాణావరణము 7 తెలుగువార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమం మూరదాన్ వరవాణా గోష్ఠిగానం 7-30 సంగీత కచేరి 7-45 త్యాగరాజు (వి) నిదరపోదు శ్రీ అక్కమ్మకథ వసంగం. విశాఖ కి కాశా జగన్నాథ దేవస్థాన వసంతిలో 8-30 పి వి మ్యాలిక్కి 8-40 కాశా జగన్నాథ దేవస్థాన వసంతిలో 9 అంగ్లమున వార్తలు 9-15 అంగ్లమున ప్రసంగం 9-30 మూగింపు.

మ్యు ద్రా కు (ఎ)

ఉ॥7 స్వాగతము 7-30 సుప్రభాత ఆలాపన మందరం కి అంగ్లమున వార్తలు

మ॥ 12-30 మాధ్యమిక పాఠశాలా విద్యార్థులకు తమిళమున 1 మహిళామండలి సమ్మేళనములకు గేయం రచన కి కి ఎం కంకణం వెంకటరావు విదాపాలు పి పెర్సెంట్ కవిత్వము ప్రసంగం కె రాజేశ్వరీబాయి వారి వెదే వాద్య సంగీతము గిరిజాదేవి వారిక 1-30 అంగ్లమున వార్తలు 1-40 హిందీలో వార్తలు 1-50 హిందీ సంగీతం (వి) తమిళాలాపన పి పి పెర్సెంట్ కవిత్వము ప్రసంగం కె రాజేశ్వరీబాయి వారి వెదే వాద్య సంగీతము గిరిజాదేవి వారిక 1-30 అంగ్లమున వార్తలు 1-40 హిందీలో వార్తలు 1-50 హిందీ సంగీతం (వి) తమిళాలాపన పి పి పెర్సెంట్ కవిత్వము ప్రసంగం ఎస్ జాయ్య 1 మద్రాసు (వి) వరకు 2-15 ఉన్నత పాఠశాలా విద్యార్థులకు తమిళమున 4 ప్రాథమిక పాఠశాలా విద్యార్థులకు తమిళమున 4-30 పాట్యాత్మ సంగీతం (వి).

సా॥ 5-30 విత్తూర్ గోపాలకృష్ణన్ తమిళ కి అంగ్లమున వార్తలు 6-10 హిందీ ప్రసారము వాణావరణము 6 20 వి మందికి 7 ఎక్ వి కిట్టన్ (వి) 7-30 తమిళమున కార్యక్రమం 7-45 పాత్రూర్ ఎ వి సుబ్రహ్మణ్యం తిరువనంతపురం 9 అంగ్లమున వార్తలు 9 15 హిందీపాఠము 9 30 (వి) వరకు 10 వాద్య సంగీతం (వి) వి వాద్యయ వయోలిన్ వి కె రాధాకృష్ణ వేణువు కె సుబ్రహ్మణ్యం వీణ వి కె సుబ్రహ్మణ్యం శాతస్వరం 10-30 మూగింపు

మ్యు ద్రా కు (వి)

ఉ॥ 7 తెలుగువార్తలు 7.15 ఉదయగానము (వి) ఎస్. అలిక్ వి. ఎస్. మోహన 7-30 (ఎ) వరకు

మా॥ 12 కార్మికుల కార్యక్రమం 12-30 మాధ్యమిక పాఠశాలా విద్యార్థులకు హిందీ పాఠము మన వసతాంశము ఆకర్షణీయ ప్రసంగం ఎస్ జాయ్య 1 గీతమాలిక (వి) 1-30 (ఎ) వరకు 1.40 ఏలియ సంగీతం (వి) మదనమాల హిందుస్థాని హార్మోనియర్ 1-50 తెలుగువార్తలు 2 పారంగి విలయ విద్యాసుడు 2-15 ఉన్నత పాఠశాలా విద్యార్థులకు వారక కవిత్రయము ఎర్రాప్రగడ ప్రసంగం సంగీత కచేరీలు అప్పనపల్లి ప్రసంగం 4 ప్రాథమిక పాఠశాలా విద్యార్థులకు నగరమున గాదల పెకింగ్ ప్రసంగం పి ఎస్ హోమముందరం బృందగానము స్మృతి చిహ్నములద్వారా చరిత్ర ఆలోచన ధర్మ శాసనములు ప్రసంగం

సా॥ 5 30 (ఎ) వరకు 6 20 సాయం సంగీతం (వి) 6-30 గ్రామస్థుల కార్యక్రమం వ్యవసాయగోష్ఠి అడుగులే అందువా శక్తిగీతం విశేషాలు ప్రకటనలు రచన వాణావరణము 7 తెలుగువార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమం మూరదాన్ వరవాణా గోష్ఠిగానము 7 30 దండ చిత్ర సమీక్ష వి అంజేలు 7 45 (ఎ) వరకు 9-15 తమిళమున వార్తలు 9-30 ఎస్ వి ఎస్ జారాయణజా 10 (ఎ) వరకు 10-30 మూగింపు

హైద్రాబాద్

ఉ॥ 7 తెలుగువార్తలు 7-15 తెలుగువార్తలు హిందీలో వేద కార్యక్రమ సమీక్ష 7 20 పి హెచ్ వత్సవాయణజారావు 7 50 ఎం ఎస్ రామారావు 8 అంగ్లమున వార్తలు 8-15 హిందీపాఠము 8 30 శాస్త్రీయ సంగీతం ఆర్. వి హోనావార్ 8 45 తుమ్రీ మజర్ దివన్ బేగం

మ॥ 12-30 వరకు మాలా (వి) 1 సాజ్ సంగీత (వి) 1-10 గేయమాల (వి) 1-30 అంగ్లమున వార్తలు 1-40 వి కె పట్టమ్మాళ్ (వి) 1 50 తెలుగువార్తలు

సా॥ 5 30 మహారాష్ట్రమున కార్యక్రమం 6 అంగ్లమున వార్తలు 6-10 స్థానిక ప్రకటనలు 6-20 వరకు ఆర్ వి హోనావార్ 6-30 తుమ్రీదాద్రా జీనత్ బేగం 6-45 గ్రామసీమ అప్పనపల్లి 7 తెలుగువార్తలు 7-15 గ్రామసీమ బ్రహ్మానంద నాటక రచన మునిమాణిక్యం వర ఏం హారావు విశేషాలు మార్కెండేయరావు వాణావరణము 8-15 ఎడారి పొరం సాహిత్యం గుడిపాటి వెంకటరత్నం మ్యూజింగ్స్ నుండి ఎలెక్ట్రికల్ రిథార్డింగ్ 8 30 శాస్త్రీయసంగీతం ఆర్. వి హోనావార్ 8 45 దాద్రా గీత్ జీనత్ బేగం 9 అంగ్లమున వార్తలు 9 15 హిందీలో వార్తలు 9 30 శాస్త్రీయ సంగీతం 10-15 మూగింపు

తాటిబెల్లం

మద్రాసు, ఆగస్టు 4 1951 జూలై 1 వ తేదీనుంచి 1952 మార్చి 31 వ తేదీవరకు తాటిబెల్లం అభివృద్ధి ప్రణాళికను అమలుచేయ్యడానికి మద్రాసు ప్రభుత్వంవారు మంజూరు చేశారు.

జిల్లా బోర్డుల సంస్కరణ

మద్రాసురాష్ట్ర జిల్లాబోర్డు అధ్యక్షుల మండలి సూచనలు

కాకినాడ, ఆగస్టు 1. మద్రాసు రాష్ట్రంలోని జిల్లాబోర్డు అధ్యక్షుల మండలి కార్యవర్గ సమావేశం ఇక్కడ నిన్న ఎ. శివ పలనిస్వామిగౌండర్ గారి అధ్యక్షతన జరిగింది జిల్లాబోర్డు లను మూసివేయుటకు ఏర్పడ్డ ప్రత్యేక సంఘంవారు పంపిన ప్రశ్నావళికి వీరు చిత్తు సమాధానాలు తయారుచేశారు జిల్లాబోర్డుల నిర్మాణ కార్యక్రమాలను గూర్చి మండలివారు దీనిని అభిప్రాయాలు వెలిబుచ్చారు.

జిల్లాబోర్డుల పరిపాలనను మార్చాలని ప్రయత్నించేముందు పరిస్థితులలో సచ్చిన మార్పులను ముఖ్యంగా గమనించి, తదనుగుణంగానే సంస్కరణలకు పుపక్రమించాలి. ప్రస్తుతంలో జిల్లాబోర్డుల నిర్మాణంలో కాని పరిమితులలో కాని మార్పు లేమీ అత్యవసరం కాదు. తమ సంస్థలకు తగినన్ని అధికారాలు, ఆదాయాలు, పిలైసంతి హెచ్చు స్వేచ్ఛ కలిగి స్వతంత్ర ప్రతిపత్తిగల సంస్థలుగా రూపొందాలి ప్రభుత్వానికి జిల్లాబోర్డుల పరిపాలన విషయంలో వుండగల జోక్యము నేడు, పిరి దైనందినవ్యవహారాలకు అడ్డుగలదిగా వుండాలి. జిల్లాబోర్డుకు, పంచాయితీలకు నడుమ ముఖ్య సంస్థావుండవలసిన అవసరం లేదు. పంచాయితీలు ఆయా గ్రామాలకు స్థానిక మైనవసూళ్లు మరుసు, మరుగులవసతులు, వీధి దీపాలు మొదలైనవాటి విషయం లో మాత్రమే కృషిచేస్తూ మిగిలిన అన్ని కార్యక్రమాలు జిల్లాబోర్డు వారికి అప్పగిస్తే ప్రతివిషయాన్ని జిల్లాస్థాయిలో అమలు జరుపవచ్చు

శాసనసభ ఎన్నికలకు గాను తయారైన వోటర్ల జాబితాలను ఆధారంగా తీసుకొని జిల్లాబోర్డు ఎన్నికలు జరిపే ప్రస్తుతపద్ధతి నే యికమీదటకూడా అవలంబింపవచ్చు కానీ శాసన సభ్యులకు జిల్లాబోర్డు సభ్యత్వాలుకూడా యీయరాదు అవిధంగానే జిల్లా అధికార్లను బోర్డులలో ప్రవేశపెట్టరాదు జిల్లాబోర్డు సభ్యుల సంఖ్యలలో కానీ వారి ఆర్హతల విషయంలో కానీ మార్పులు చేయవలసినంతి అవసరం ఏమీ లేదు స్త్రీలు, యూరోపియన్లు, మహమ్మదీయుల కోసం ప్రత్యేకం గా స్థానాలు కేటాయించడం కాక పోతే నిమ్నజాతులు, షెడ్యూల్డు తిరగటుల వారికిమాత్రం ప్రత్యేక స్థానాలు వుంచవచ్చు పాధ్యమైనంత వరకు ఒక్కొక్క రెవిన్యూఫీర్కా ఒక నియోజక వర్గంగాఎంచి జిల్లాబోర్డు యెన్నికలు జరపాలి. ఎన్నిరెవిన్యూ ఫీర్కాలు వుంటే అందరు జిల్లాబోర్డుసభ్యులు వుంటేటట్లుచూడాలి

మద్రాసు జిల్లాబోర్డుల చట్టంలోని 112-వ సెక్షన్‌ను అనుసరించి దత్తమైన అధికారాలేకాక జిల్లాబోర్డులకు, ఫీర్కా అభివృద్ధి, హరిజనాభ్యుదయం, వ్యవసాయాభివృద్ధి, (పశువైద్యంతోసహా) పశు సంపదభివృద్ధి, గ్రామప్రాంతాలలో నీటిసరఫరా కార్యక్రమం, కుటీర పరిశ్రమలు, రాకపోక సౌకర్యాలు, మతాదాయ ధర్మాదాయ సంస్థలు యీ శాఖలలో కూడా కృషిచేసే అధికారం వుండాలి ఇట్టిమార్పులవల్ల ఒకేపనికి ఒకటికి మించిన శాఖలు వ్యయం చేయటం, ఒకేపనికి ఇద్దరుపూనుకోవటం మొదలైన అవస్థాలలోలగిపోయి, ముఖ్యంగా హరిజనసేవ, ఫీర్కా అభివృద్ధి కార్యక్రమాల వంటివానిలో ఎంతో పాదుపు చేయటానికి, కార్యక్రమాన్ని ఎంతో నిర్విఘ్నంగా అమలుజరుపటానికి ఎక్కువ అవకాశం ఏర్పడుతుంది. జిల్లా ఆహార సలహా సంఘం, జిల్లా ఫీర్కా అభివృద్ధి సంఘం, జిల్లా మద్యనిషేధ సంఘం ఆదివి అనవసరపు సంఘాలు ఈ సంఘాలు చేయగల కార్యక్రమ నిర్వహణ భారాన్ని ప్రజలెన్ను కొన్న ప్రతినిధులతో వ్యవహరిస్తున్న జిల్లాబోర్డులకు సురక్షితంగా అప్పగించవచ్చు. ఆయాశాఖల అధికారులను జిల్లాబోర్డులతో సహకరించేటట్లు చేస్తేచాలు

ప్రస్తుతం జిల్లాబోర్డులు ప్రాథమిక, వున్నతి పాఠశాలల నిర్వహణలో అనుసరించే పద్ధతులు పరిపాలనే గ్రామప్రాంతాలలో వున్న పాఠశాలల నిర్వహణ పంచాయతీల పరంగా వున్నప్పటికంటే జిల్లాబోర్డుల ఆధీన పైవస్థితి కట్టుదిట్టం చేసేందుకు ఎక్కువ అవకాశాలు వున్నాయి ప్రాథమిక, మాధ్యమిక, వున్నతి విద్యలలో ప్రజలకు సమాన అవకాశాలు కల్పించే బాధ్యతను జిల్లా కంటికి పాలూబ్యామైన అధికార సంస్థకు అప్పగించటం సబబు ముఖ్యంగా ప్రాథమిక విద్య విషయంలో జిల్లా కంటికి యీ కార్య క్రమాన్ని అమలు జరిపించే అధికారం జిల్లాబోర్డుకు తప్ప మరి ఏ యితర సంస్థకూ వుండరాదు. క్రొత్త స్కూళ్ళను తెరవటానికి గానీ వాటిని నిర్వహించటానికి గానీ ప్రస్తుతం జిల్లాబోర్డులు ఏ పద్ధతుల పనులం చిస్తున్నవో అదేపద్ధతికి యిక పై కూడా కొనసాగాలి కాని, మధ్యలో కాలూకాని విద్యాసంఘమని కానీ, జిల్లా విద్యాసంఘమని కానీ ఏమీ సృష్టించిన పనిపరం లేదు

జిల్లాబోర్డు పరిపాలనను మార్చాలని అన్ని విషయాలలోనూ అధ్యక్షుని దే అంతిమనిర్ణయం గా వుండాలి కాళ్ళ కింగా వుంటే జిల్లాబోర్డు కార్యదర్శి అధ్యక్షునికి ముఖ్యసహాయకారిగావుంటూడు అధ్యక్షుడు కార్యదర్శి పరం చేసే అధికారాలను పురస్కరించుకొని ఆయనే కార్యాలయ పరిపాలన మొదలైనవాటిని అజమాయిషీ చేయవచ్చు పరిపాలన, సిద్ధాంతాల సంబంధించిన పెద్దవిషయాలను మాచుకోనేందుకు అధ్యక్షునికి తగినంత విరామం వుండాలి కార్యదర్శి పేత సంబంధమైన్యూ దివజిలలో ఆఫీసర్ పేతనంతో సమానంగా నిర్ణయించాలి.

జిల్లాబోర్డుల ఆర్థికస్థోమతను అభివృద్ధిచేసేందుకు స్థానిక ఆర్థిక విచారణ సంఘంవారి వివిధసలహాలను స్థూలంగా చెంటనే అమలుజరుపాలి జిల్లాలో యిదివరకే గ్రామ పంచాయతీల పరంగా కొన్ని భూమి పైన చేసిన పన్ను లో 15% జిల్లాబోర్డుకు యిచ్చి వేయాలి ప్రతిజిల్లా బోర్డులలోనూ పనూలైన హెచ్చుబడ్డ సుంకం మొత్తాలన్నింటినీ ఆజిల్లాబోర్డు, ఆ ప్రాంతంలోని పురపాలక సంఘాలకే పంచాలి ఉన్నత విద్య, సాంకేతికవిద్య, గ్రామకళాశాల కార్యక్రమాల నిర్వహణ వ్యయంలో 75% ప్రభుత్వం గ్రాంటుగా యీయాలి ఈపాఠశాల భవనాల నిర్మాణానికి పూర్తి గ్రాంటులు యీయాలి ప్రతి యోగ్య కరమైన రవాణా పథకాలు చేసే అవకాశం జిల్లాబోర్డుకు వుండాలి ఒక్కొక్క జిల్లాలో వున్న రైల్వే లాభాలలో కొంత భాగాన్ని జిల్లాబోర్డుకు ముట్టజెప్పాలి యుద్ధానంతర రోడ్డు అభివృద్ధి ప్రణాళిక కార్యక్రమాలకు పూర్తి గ్రాంటులూ, రోడ్డు పైభాగాలను బాగు చేయటానికి కాలిబాటలు, పంచెలను కత్తిరించుకు పనిచేయాల్సిన గ్రాంటులు యీయాలి.

హైవేస్ శాఖ నిర్మాణంతో జిల్లాబోర్డులను ఎవరేనిక మమ వ్యయం ఎదుర్కొన్నాయి ఆశాఖను జిల్లాబోర్డుకు బదిలీచేసి, పూర్వంలాగే ఆయా జిల్లా హద్దులలో రోడ్లు బోగుణకు జిల్లాబోర్డు కే బాధ్యతకల్పించాలి లేదా జిల్లాబోర్డు ఆధీనంలో పనిచేసే ప్రత్యేక యింజనీరింగ్ శాఖనైనా ఏర్పాటు చేయాలి అలాగే ఆరోగ్యశాఖాధికారి విషయం కూడా ప్రజారోగ్యం విషయంలో జిల్లాబోర్డుకు ఏవి అధికారాలున్నాయో వాటినే జిల్లా ఆరోగ్యశాఖాధికారులకు కూడా జిల్లాబోర్డు చట్టం మూలంగా యిచ్చి పట్టయింది జిల్లాలో ఆరోగ్యశాఖ కార్యక్రమంలో అంతిమాధికారం బోర్డు అధ్యక్షునికి వుండాలి జిల్లా ఆరోగ్యశాఖాధికారి మున్సుందుగా అధ్యక్షునినమతిపొందికానీ కార్యక్రమాలు అమలుజరుపరాదు ఉద్యోగులను నియమించటంలో నిర్దేశింపబడ్డ అర్హతలకు కట్టుబడివున్నంతవరకూ, అధ్యర్థులను ఎన్నుకోవటంలో ఆయా శాఖల వున్నతాధికారులతో అధ్యక్షుడు సంప్రదించవలసిన అవసరం లేదు సిబ్బంది జీతాలను ప్రభుత్వస్కేళ్లకు మార్చే అధికారం బోర్డుకు వుండాలి ప్రాథమికవిద్యావ్యాప్తికి ఆదనపు పాఠశాలలు తెరవటం విషయంలోగానీ, వుపాధ్యాయులనియామకాలు, బదిలీల విషయంలోగాని బోర్డుపై ఆంక్షలు వుండవలసిన అవసరం లేదు.

స్థానికసంస్థల ఇన్‌స్పెక్టరుకు యిప్పుడున్న అధికారాలలో మార్పులు అవసరం నిర్దేశితమైన నిలువ చూపిస్తూ బడ్జెటును తయారుచేసుకొనే అధికారం పూర్తిగా జిల్లాబోర్డు కే వుండాలి అప్పులు చేయటానికిగానీ, డిబెంచర్లు పుట్టించటానికిగానీ, ప్రాథమికవిద్యా నిధితోసహా అన్నింటికీ డబ్బు మొత్తాలను కేటాయించుకోవటానికి జిల్లాబోర్డుకు అధికారం వుండాలి బోర్డు నిలువల వినియోగాన్ని గూర్చి యిప్పుడున్న కట్టుబాట్లను సడలించాలి

ఈ సమావేశంలో తూర్పు గోదావరి, అనంతపురం, దక్షిణ కనరా, రామనాడ్, నీలగిరి, చెంగల్పట్టుజిల్లా బోర్డుల అధ్యక్షులు ఎం. వరదప్ప, కె వి వేమారెడ్డి, వి ఎం హెగ్డే, ఎస్. బ ఎస్ పి. ఒడయప్ప, ఎక్ ఎం లింగం, వి కె రామస్వామి మొదలియారీ గార్లు పాల్గొన్నారు

మదరాసు, ఆగస్టు 8 చీపాకు అతిథి గృహంలో రు 70 వేలు పెట్టి మరొక విభాగం కట్టాలని ప్రభుత్వంవారు ఆలోచిస్తూ వున్నారు అసెంబ్లీ భవనం తయారైనప్పుడు గవర్నమెంటు హౌస్‌లోని అతిథి గృహాన్ని అసెంబ్లీ కార్యాలయానికి తీసుకుంటారు కనుక భవనాన్ని అతిథి గృహంగా మార్చే ఉద్దేశ్యాన్ని విరమించుకున్నట్లు తెలుస్తోంది.

జమీందారీ లరద్దు

అడ్వాన్సు పరిహారం డిపాజిట్లు

మదరాసు, ఆగస్టు 6. జమీందారీల రద్దు చట్టం సెక్షన్ 1 (4) క్రింద మరికొన్ని జమీన్, లోపాయకారీ ఎస్టేట్లను జనవరి 8 జనవరి 12, జనవరి 20, జనవరి 31 తేదీలలో వశపరచుకున్నట్లు ప్రకటించబడింది కాని వీనిలో కొన్నింటిని హైకోర్టువారి 145 సెక్షన్ వల్ల స్వాధీనపరచుకోలేదు సెటిల్ మెంటు డైరెక్టరు సెక్షన్ 54(ఎ) (1) క్రింద వశపరచుకున్న ఎస్టేట్లకు చెల్లించవలసిన అడ్వాన్సు పరిహార మొత్తమును మరుగుగుగ్రేక్కు చేల్పాకు భూస్వాములు పొందబడియున్నే భూమి సంతాస్వంతీకరణమతిని చెప్పేందువలన గాని లేదా చట్టము పనుపరిచి చిమ్మపోయింపులు పోగా కొద్ది ఎస్టేట్లకు పరిహార మొత్తం 'సదరత్'గ తేలింది. కొన్ని కేసులలో అడ్వాన్సు పరిహారం యావత్తూ ప్రభుత్వ బకాయిల క్రింద జమకట్టుకున్నారు ఇదిపోగా మిగిలిన వాని సందర్భంలో సెటిల్ మెంటు డైరెక్టరు ప్రభుత్వమునకు కాకలసిన సేమ్‌కక్, సెస్సులు వగైరాలతో సరిమినహాయించి తీ క్రింది మొత్తములను అడ్వాన్సు పరిహారంక్రింద ట్రెజ్యురీ బిల్ పద్ద డిపాజిటు చేశారు.

1951 జూన్ 30 న విజయవరకం ట్రెజ్యురీ పద్ద డిపాజిటు చేసిన మొత్తాలు:

జిల్లా	మొత్తం పరిహారంలో సగభాగం	ప్రభుత్వ బకాయిలక్రింద మినహాయించిన సంగం మొత్తం	అడ్వాన్సు పరిహారం క్రింద జిపాజిటు చేసింది
చిత్తూరు	1,57,927	29,321	1,27,706
నెల్లూరు	14,480	589	13,891
గుంటూరు	7,868	—	7,868
తూర్పుగోదావరి	4,522	—	4,522
కృష్ణా	5,224	222	5,002
విశాఖపట్నం	4,91,481	1,12,354	8,79,077
శ్రీకాకుళం	19,08,209	4,82,017	14,26,192
మొత్తం	25,89,706	6,24,453	19,64,258

పైన ఉదహరించిన తరగతుల ఎస్టేట్ల వివరాలను 1951 జూలై 24 వ తేదీ గెజెటులో ప్రకటించారు

రాష్ట్రంలో పెట్రోలు నిలవల స్థితి

సంతృప్తి కరంగానే వుంది

మదరాసు, ఆగస్టు 4 రాష్ట్రంలో పెట్రోలు నిలవల పరిస్థితి సంతృప్తి కరంగానే ఉందని యీవాళ కుదరాసు ప్రభుత్వ ఉన్నతోద్యోగి తెలిపాడు అయినను పెట్రోలును అవసరంగా వ్యయపరచకుండుటకు గాను ప్రభుత్వోద్యోగులు మోటారు లలో దీర్ఘ ప్రయాణములను సాధ్యమైనంతవరకు మానాలని ప్రభుత్వం సలహా నొసగియున్నదని కూడా తెలుపబడుతోంది పంజాబు, మధ్య ప్రదేశ్, ఉత్తర ప్రదేశ్ ప్రాంతాలందు పరియైనవరవాణా సౌకర్యాలు లేని కారణముగా అక్కడ పెట్రోలు సప్లయి స్థితి కొంత క్లిష్టంగా నుందని తెలుస్తోంది మన రాష్ట్రంలో మాత్రం నూనె కంపెనీలవారు ముందు జాగ్రత్తతో కావలసిన నిలవలను పెట్టుకొని యున్నారు

లేబెల్సు వగైరాల అక్రమ ముద్రణ

మద్రాసు, జూలై 31 మద్రాసు వాషర్‌మన్‌పేటలోని తాజ్ మహల్ బీడీ ఫ్యాక్టరీ ప్రొప్రయిటర్లు మెస్సర్సు సయ్యద్ ఖాదర్, పిడారియర్ కోయిల్ వీధి, (జార్జిటౌన్) 16 వ నెంబరు భవనమందున్న "ప్రాప్యులర్ ప్రొడక్ట్" లో లేబెల్సు, రాపర్లు అక్రమంగా ముద్రింపబడుతున్నవని ఫీర్యాదుచేయగా, సిటీ ప్రొహిబిషన్ మేజస్ట్రేటుఅట్టి లేబెల్సు వగైరాలను పోలీసుచేసి పట్టుకొనవలసినదిగా వారంటు జారీ చేశారు పోలీసులు వెదుకగా అక్రమంగా ముద్రింపబడిన లేబెల్సు, వాటి ముద్రణకోసం తయారు చేయబడిన బ్లాకులు వగైరా దొరికినవి ఐ. పి సి 483, 485 సెక్షన్లక్రింద కేసు రిజిష్టరు చేయబడినది

ఆంధ్ర ప్రజాపార్టీ

మద్రాసు, ఆగస్టు 2 మద్రాసుజిల్లా కిసాన్‌మజ్దూర్ ప్రజాపార్టీ కార్యకర్తల కార్యవర్గాన్ని స్థాపించేందుకు ఈ 7 వ గవర్నమెంట్ హౌస్‌లోని తేను యింట ప్రజాపార్టీ కానుభూతి పరుల సమావేశం జరుగనున్నట్లు టంగుటూరి ప్రకాశంగారు ప్రకటిస్తున్నారు

ఆత్మహత్యా ప్రయత్నం

అంబాలా, ఆగస్టు 3 ముసలితల్లినీ, వ్యాధిగ్రస్తుడై బాధపడుతున్న అన్నగారి కుటుంబాన్నీ పోషించలేకరూ.లాన్ అనే ఒక పుర్రవాడు ఇక్కడ ఆత్మహత్య చేసుకొన ప్రయత్నించాడు వారిని పోషించటానికి ఉద్యోగమేమీ దొరకనందువల్ల ఈ పుర్రవాడు బల్లమందు మింగి ప్రాణం తీసుకొనటానికి ప్రయత్నించాడు

కాని ఇతనిని వెంటనే కనిపెట్టి ఆస్పత్రిలో చేర్పటంవల్ల బతికి బయటపడ్డాడు కాని, అధికారులు వెంటనే ఆత్మహత్యా ప్రయత్న నేరాన్ని మోపారు అంబాలా కంటోన్మెంట్ మేజిస్ట్రేటు దీనిని విచారించి పుర్రవాడికి కోర్టు లేచేవరకూ శిక్షను విధించారు

పుర్రవాడికి వెంటనే ఉద్యోగం చూపించ వలసిందని కోరుతూ, తీర్పు ప్రతిని ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజ్ అధికారికి కూడా మేజిస్ట్రేటుఉత్తర్వు పంపించారు.

వచ్చే పార్లమెంట్ సమావేశం

హిందూ న్యాయశాస్త్ర బిల్లుకు అగ్రస్థానం

44 బిల్లులు చర్చించే అవకాశం

న్యూఢిల్లీ, ఆగస్టు 8 ఆగస్టు 6 వ తేదీన ప్రారంభమయే పార్లమెంట్ సమావేశాల్లో హిందూ న్యాయశాస్త్ర సవరణ బిల్లు మళ్ళీ ప్రతిపాదించబడనుంది దానిని త్వరలోనే ఆమోదించాలని ప్రధాని నెహ్రూ అఖిలభారత కాంగ్రెసు సంఘానికి సమర్పించిన నివేదికలో పేర్కొంటూ చెప్పారు.

అరవ తేదీన రిపబ్లిక్ అధ్యక్షుడు తన ప్రారంభోపన్యాసంలో తీసిల్లును తీసుకోవలసిందిగా పార్లమెంటును కోరగలరని తెలుస్తున్నది. తన సమావేశంలోనే దానిని ఆమోదింప చేయటానికి ప్రభుత్వం నిశ్చయించుకున్నదని ప్రధాని నెహ్రూ స్పష్టం చేయగలరని తెలుస్తున్నది

ప్రస్తుత ఏ.కా.ప్టు ను బట్టి పార్లమెంటు తీ బిల్లుకు 80 సమావేశాలను ప్రత్యేకిస్తుందనీ, కాబ్యాంగ సవరణ బిల్లుమీద చర్చించిబట్టుగా పార్లమెంటు కాంగ్రెసుపార్టీ ప్రతి రోజూ సమావేశమై వివిధ సవరణల మీదను నిర్ణయాలు చేసి త్వరగా ఆమోదం జరిగేట్టు చేస్తుందని తెలుస్తున్నది. అరవ తేదీన అధ్యక్షుని ప్రారంభోపన్యాసం తప్ప ఇతర కార్యక్రమాలేమీ ఉండవు

ఎజెండాలో ఉన్న బిల్లులు ఆరు పంజాబులో రాజ్యాంగ పురద్దు మీద ప్రతిపాదించ బడ్డ తీర్మానం ఒకటి, ఆగస్టు 7, 8 తేదీల్లో చర్చించబడతని కార్మిక సంబంధాల బిల్లు చివరికి చర్చించబడుతుంది

1952 జనవరిలో ఎన్నికలు జరగాలన్న నిర్ణయం బడ్జెట్ ప్రతిపాదనలో కొంచం చిక్కు తెచ్చి పెట్టినది ఫిబ్రవరి 28 నాటికి బడ్జెట్ ప్రతిపాదన జరగవలసి ఉన్నది కాని ఇప్పటికి కొత్తపార్లమెంట్ ఏర్పాటు కాదు కనుక ప్రస్తుత పార్లమెంట్ నే సమావేశపరచి బడ్జెట్‌ను ఆమోదింప చేసుకచ్చును రాజ్యాంగాన్నను సరించి కొత్తపార్లమెంటు పూర్తిగా ఏర్పడే వరకూ ఇప్పటి దే వ్యవహరించవచ్చును ఈ తేదీన ప్రారంభమయే సమావేశంలో 44 అధికారబిల్లులు -అందులో 20 కొత్తవి- చర్చించ బడతవని తెలుస్తున్నది.

నెప్ట్యూన్ స్టూడియో కార్మిక తగాదా

పారిశ్రామిక కోర్టు తీర్పు

మదరాసు, ఆగస్టు 5 తీతములు, కరువుభత్యం 1950 సంవత్సరానికి పోనుసుల సందర్భమున నెప్ట్యూన్ స్టూడియోల యజమానులు, కార్మికులకు వచ్చిన తగాదా పరిష్కారం నిమిత్తం పారిశ్రామిక ట్రిబ్యునల్‌కు పంపబడింది ట్రిబ్యునల్ విచారణ చేసి ఈ క్రింది శిఫార్సులు చేశారు. జీతాలు ఈ విధంగా వుండాలి. (1) పాకీవారు, ఊడ్చేవారు, గడ్డి కోసేవారికి రు 26-1-85 లు (2) లోటుకూలీలు, కాపలావాళ్లు, రంగులు వేయుట, కొండ్, కెమేరా, వడ్రంగి, అచ్చులు పోయుపనులళ్లో పహాయకులకు, దీపాలమోయు కుర్రవాళ్లకు రు 30-2-50 లు (3) రంగులవేయు ఆసిస్టెంటుకు రు 40-2/8/0-60 లు (4) స్పేర్ పెయింటర్ రెండవ తరగతి వడ్రంగికి రు 50-8-80 (5) మొదటి తరగతి వడ్రంగికి రు 70-4-110 లు (6) మోల్డరు (అచ్చులు తీసే పని వారు) తెరలకు రంగువేసేవారికి రు 90-5-125 లు

ఈ జీతాలను 1951 మార్చి 31 నుండి వారివారి సీనియారిటినిబట్టి నిర్ణయించాలి

రు 40 లోపు జీతం గలవారికి రు 27-8-0 రు 40 లకు మించి జీతం గలవానికి రు 32-8-0 మార్చి 30 నుండి ఇవ్వాలి. 1950 కి బోనసు ఏమీ నివ్వనవసరం లేదు ఈ తీర్పు ప్రకటించి బడిన 30 రోజుల్లోగా అమల్లోకి వస్తుంది

ఫాక్టరీలచట్టంక్రింద కేసు

జమిని స్టూడియోను ఫాక్టరీగ ప్రకటించి డైరెక్షన్ విభాగంలో పనిచేయు వారిని ఫాక్టరీలచట్టంక్రిందకార్మికులుగ నిర్ణయించాలని చీఫ్ ప్రసిడెన్సీ మాజిస్ట్రేటు జారీచేసిన వుత్తర్వు అమలును నిలుపుచేస్తూ న్యాయపంచాయితీ అయ్యర్ తీర్పు ఇచ్చారు

కొన్ని నివేదికలు వగైరాలను సరిగా వుంచలేదనీ, పనివేళలు వగైరాల సందర్భమున నియమములను సరిగా పాటించలేదని అస్టూడియో మేనేజరును ఫాక్టరీ చట్ట నిబంధనల క్రింద ప్రాసిక్యూటు చేశారు మేనేజరుకు రు 250 లు శిక్షకూడా వేశారు. కాని మేనేజరు హైకోర్టులో అప్పీలు దాఖలుచేసుకున్నాడు సదరు అప్పీలు పరిష్కారం అయ్యే వరకు చీఫ్ ప్రసిడెన్సీ మాజిస్ట్రేటు వుత్తర్వు అమలుజరుగకుండా వుత్తర్వు ఇవ్వవలసిందిగా కోరాడు. న్యాయమూర్తి వుత్తర్వు అమలును నిలుపుచేస్తూ అప్పీలును దాఖలు చేసుకున్నారు. సిటీమజిస్ట్రేటు తరుపున శ్రీ వి. సి గోపాలరత్నం, టి సౌందరరాజన్, ప్రభుత్వం తరుపున శ్రీ గోవిందస్వామినాథన్ పనిచేశారు

మద్రాసు వార్తలు

మద్రాసు కార్పొరేషన్ ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న 1700 మంది హైయర్ గ్రేడ్ వుపాధ్యాయులకు యిప్పటు యిస్తున్న రు 35-1-55 స్కేలుకు బదులు 35-2-65 స్కేలు యిస్తించే విషయంలో కార్పొరేషన్ తీరవుప ఒక తాయకారవరం యీ 10 న మద్రాసు ప్రభుత్వాన్ని కలుసుకోబోతున్నది లోగడ మార్చి 50 లో యీ మార్పును కార్పొరేషన్ సూచించినప్పుడు ప్రభుత్వం ఆమోదించలేదు కార్పొరేషన్ మేయరు, విద్య-పన్ను ఆర్థిక సంఘ అధ్యక్షుడు, కౌన్సిలర్ ని ఎం ఎల్ ఏ, ఎం. ఎల్ సీలు, వివిధ పక్షాల నాయకులు కలిసి రాసున్న యీ తాయకారవర్గాన్ని యీ 10 వ తేదీన కలుసుకొనేందుకు సమ్మతించింది

కిల్పాకులో తోటపని